# కరీంనగర్ వార్త

శుక్రవారం 30, డిసెంబర్ 2022 | 16 పేజీలు


## దత్తత తీసుకున్న పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి



2లో...

# గజానికో గొయ్యి..

- వర్షాలకు మడుగుల్లా మారుతున్నాయి
- ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని రెండుగ్రామా ప్రజల ప్రయాణం
- గతంలోనే ప్రచురించిన వార్త
- నిధులు మంజూరెప్పుడో అని ప్రజల ఎదురుచూపులు
- నిధులు కేటాయించాలని కలెక్టర్‌కి సర్పంచ్ పద్మ విన్నపం

2 లో..

**రామగి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని రెండు గ్రామాలను కలుపుతూ కల్వచర్ల గ్రామం నుంచి లొక్కకేసారం గ్రామం వరకు 2కిలో మీటర్లపైగా ఉన్న ప్రధాన సీసీ రోడ్డుపై గజానికో గొయ్యిలు ఏర్పాడ్డాయి. ఇక దీనికితోడు వర్షాకాలంలో వస్తే గజానికో గొయ్యి మడుగుల్లా మారుతున్నాయి. దీంతో గ్రామంలోని ప్రజలు, ఈగ్రామం నుంచి వెళ్ళే మారో గ్రామం లొక్కకేసారం గ్రామా ప్రజలు నిత్యం ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని అభివృద్ధిలో కుంటుపడిన మారుమూల ప్రాంతంకు ప్రయాణంను చేయాల్సిన పరిస్థితి వస్తుందే అనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.









2 లో..

## తెలంగాణ రాష్ట్రం వైద్యసేవల్లో

# దేశానికి దిక్సూచి

**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం వైద్యసేవల్లో దేశానికి దిక్సూచిగా మారిందని, రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి హరీష్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని డయాలసిస్ సెంటర్, ఐసియూ, జనరల్ వార్డ్, సిజెరియన్ వార్డులకు వెళ్లి పేషంట్లకు అందుతున్న సౌకర్యాలు, వైద్యం గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలను, డాక్టర్లు అందిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం డయాలసిస్ సేవల్లో దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు.

డయాలసిస్ సేవల్లో ఇతర రాష్టలకు ఆదర్శం

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేషంట్లకు నాణ్యమైన వైద్యసేవలు

కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి హరీష్ రావు

# ఎవరికి వారే యమునా తీరే

- బిజెపిలో వర్గ విభేదాలు ఎన్నాళ్లు
- జగిత్యాల జిల్లాలో విభేదాలతో పార్టీకి తీవ్రనష్టం
- నాయకుల మధ్య సమన్వయం కుదిర్చేది ఎవరు
- కార్యకర్తలు బలంగా ఉన్న వినియోగించుకోలేని వైనం
- పార్టీలోని లోపాలను వాడుకుంటున్న ఇతర పార్టీలు

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ భారత దేశంలో పార్టీ భలోపేతానికి సీనియర్ బిజెపి నాయకులు ఎంతో కృషి చేస్తున్నాప్పటికి జగిత్యాల జిల్లాలో మాత్రం నాయకుల మధ్య సమన్వయ లోపంతో పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుంది.

15లో...

# జిల్లాలో తగ్గిన నేరాలు

- పారదర్శక విధానంతో పోలీసులపై పెరిగిన విశ్వాసం
- పిడిఎస్ అక్రమ రవాణాపై 84 కేసులు
- లోక్ అదాలత్‌లో 1161 కేసులకు పరిష్కారం
- ప్రజల సహకారంతో జిల్లాలో 2320 సిసి కెమెరాల ఏర్పాటు
- 148 మందిపై అమలులో ఉన్న రౌడిషీట్లు
- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 29, ప్రభాతవార్త :** జిల్లాలో పోలీసుల స్నేహపూర్వక విధానం, పారదర్శకత పనితీరుతో ప్రజలలో పోలీస్‌లపై విశ్వాసం పెరగిందని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే వెల్లడించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో గతేడాదితో పోల్చుకుంటే నేరాలు తగ్గాయని తెలిపారు. 2021లో 3824 కేసులు నమోదు కాగా ఈ ఏడాది 2022 సంవత్సరంలో 3036 కేసులు నమోదయినట్లు తెలిపారు. ఈ ఏడాదిలో 14 హత్యలు, పగటి పూట దొంగతనాలు 14, రాత్రి పూట దొంగతనాలు 55 జరిగాయని అన్నారు. దోపిడికి సంబందించి 8 జరిగాయని గత ఏడాదితో పోల్చుకుంటే ఈసారి 33.3 శాతం తగ్గాయని తెలిపారు. చీటింగ్ కేసులు 236, కిడ్నాప్ కేసులు 24 సంఘటనలు జరిగాయని పోలీసులు చాకచక్యంగా వనయవహరించి వారిని పట్టుకుని కుటుంబ సభ్యులను అప్పగించడం జరిగిందన్నారు.



2లో...

# గజానికో గొయ్యి..

మొదటి పేజీ తరువాయి...

కాగా ఈరెండు గ్రామాల్లోని ప్రజల నరక ప్రయాణంను గతంలోనే వార్త పత్రికలో ఓ కథనం ద్వారా బయటకు తీసుకురావడం జరిగింది. ఈక్రమంలో ఆ కథనంలో క్రమంలో కల్వచర్ల నుంచి లోక్కకేసారం వరకు 30ఏళ్ల క్రితం సీసీ రోడ్డును 2కిలో మీటర్లపై అప్పటి సర్పంచ్ రాజిరెడ్డి పాలనలో వేయించారని, అప్పటి నుంచి ఇదే సీసీ రోడ్డు కల్వచర్ల, లోక్కకేసారం గ్రామస్తులకు వినియోగంలో ఉన్నదని, ఈ రోడ్డుపై గజానికో గొయ్యి ఏర్పడిందని అన్నారు. దీనిపై గతంలోనే సంబంధిత అధికారులకు విన్నవించడం జరిగిందన్నారు. అయినప్పట్టికి ఇప్పట్టి వరకు ఈసీసీ రోడ్డు పునర్నిర్మాణం నిధులు మంజూరుకు నోచుకోవడం లేదు, కేవలం ఉన్నతాధికారుల ఆదేశాలతో సీసీ రోడ్డు పునర్నిర్మాణం ఎంత నిధులు అవసరమౌతాయోనని సంబంధిత అధికారుల అంచలకు మాత్రమే పరిమితమైతుందని విశ్వసనీయంగా తెలుస్తోంది.

**గతంలో నిధులు కేటాయించాలని కలెక్టర్‌కి సర్పంచ్ విన్నపం:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలోని సర్పంచ్ గంట పద్మ పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు సంగీత సత్యనారాయణకు గతనెల నంవబర్‌లో గత మూడేళ్ల నుంచి ఈ సీసీ రోడ్డుపై గుంతలు ఏర్పాడుతూ ప్రస్తుతం ఈ ప్రధాన సీసీ రోడ్డుపై గజానికో గుంతలు ఏర్పాడ్డాయని తెలిపారు. దీంతో ప్రజల ప్రయాణం నరకప్రయాణంగా మారిందని ప్రజలపక్షాణ ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా ఈ రహదారి గుండా మారో గ్రామం లొక్కకేసారం ప్రజలు వినియోగించుకుంటారని, అదే విధంగా ఈ ప్రాంతంలో ఉన్న పురాతనమైన గుట్టల వద్దకు ప్రదేశాలకు వెళ్లే పర్యటకులు ప్రయాణం నరకప్రయాణంగా ప్రయాణింస్తూ పలువురు పలు సందర్భాల్లో ప్రమాదాలకు గురై ప్రాణాలతో బయటపడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. తమ గ్రామంలో సూమారుగా 8వేలపై జనాభా కలిగి ఉందని, నిరంతరంగా ఈరోడ్డు రెండు గ్రామాల ప్రజల వాడకంతో రద్దీగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా తమ గ్రామంలోని ప్రజల, మారో గ్రామం లొక్కకేసారం ప్రజల వినియోగం. అదే విధంగా పురాతనమైన గుట్టల వద్దకు ప్రదేశాలకు వెళ్లే పర్యటకుల అవసరాలను గుర్తించి ఈ గజానికో గుంత పడిన రోడ్డును పునర్నిర్మాణం చేయాలని విన్నవించారు. అదే విధంగా వివిధ ప్రజాప్రతినిధులకు సైతం విన్నవించినట్లు తెలుస్తోంది. అయినప్పట్టికీ ఇప్పట్టికీ ఈ సీసీ రోడ్డు పునర్నిర్మాణం నిధులు మంజూరెప్పుడోనని రెండు గ్రామాల ప్రజలు ఎదురుచూస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవతో ఈరోడ్డు రెండు గ్రామాల ప్రజల వాడకంతో రద్దీగా ఉండే 2కిలో మీటర్ల రోడ్డు పునర్నిర్మాణంకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**రెండుగ్రామాల ప్రజలకు సౌకర్యాంగా ఉంటుంది:సర్పంచ్ గంట పద్మ:** కల్వచర్ల నుంచి లోక్కకేసారం రెండూగ్రామాలను కలుపుతూ 30ఏళ్ల క్రితం సీసీ రోడ్డును 2కిలో మీటర్లపై అప్పటి సర్పంచ్ రాజిరెడ్డి పాలనలో వేయించారని, అప్పటి నుంచి ఇదే సీసీ రోడ్డు కల్వచర్ల, లోక్కకేసారం గ్రామస్తులకు వినియోగంలో ఉన్నదని, ఈ రోడ్డు నిత్యం 24గంటలు ప్రజల ప్రయాణంతో రద్దీగా ఉంటుందన్నారు. ఈరోడ్డుపై గజానికో గొయ్యి ఏర్పడిందని దీంతో ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. దీనిపై గతంలోనే సంబంధిత అధికారులకు, గత నెల క్రితం జిల్లా కలెక్టర్‌కి విన్నవించడం జరిగిందని, అధికారులు మా రెండు గ్రామాల్లోని ప్రజల ఇబ్బందులను గుర్తించి కల్వచర్ల నుంచి లోక్కకేసారం వరకు నూతనంగా సీసీ రోడ్డును నిర్మిచడంకు నిధులను మంజూరు చేయాలని కల్వచర్ల సర్పంచ్ గంట పద్మ అన్నారు.



## తెలంగాణ రాష్ట్రం వైద్యసేవల్లో దేశానికి దిక్సూచి

మొదటి పేజీ తరువాయి...

ప్రతి జిల్లాలో డయాలసిస్ సెంటర్లను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు.అదే విధంగా ప్రతి ఏడాది 100 కోట్ల రూపాయలను డయాలసిస్ పేషంట్ల కోసం ఖర్చు చేస్తూన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు.డయాలసిస్ పేషంట్లకు వారంలో రెండు,మూడు సార్లు డయాలసిస్ చేస్తున్నట్లు తెలిపారు.ప్రతి సంవత్సరం వైద్యరంగం కోసం బడ్జెట్‌లో 11వేల కోట్లు కేటాయిస్తున్నమని పేర్కొన్నారు.ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నామని,అందులో భాగంగానే కరీంనగర్ జిల్లాకు మెడికల్ కాలేజీని ప్రకటించడం జరిగిందన్నారు.2023లో మెడికల్ కాలేజీలో కోర్సులు ప్రారంభమవుతాయని తెలిపారు.18 కోట్లతో మొదట టెంపరరీ బిల్డింగ్‌లో మెడికల్ కాలేజీ ప్రారంభించి,శాశ్వత భవన నిర్మాణం పూర్తి అయిన వెంటనే అందులోకి షిప్ట్ కావడం జరుగుతుందని వెల్లడించారు.మెడికల్ కాలేజీ పూర్తి అయితే మరింత మెరుగైన వైద్యసేవలు పేషంట్లకు అందుతాయని తెలిపారు.జగిత్యాల,పెద్దపల్లి జిల్లాలలో మెడికల్ కాలేజ్ భవనాలను ప్రారంభించామని అన్నారు.కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిని త్వరలోనే పూర్తి స్థాయిలో ఆధునికరిస్తామన్నారు.ప్రభుత్వ ఆసుపత్రికి అధనంగా 24 మంది డాక్టర్లను కేటాయించమని పేర్కొన్నారు.మాత శిశు ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల సుమారు 750 డెలివరీలు జరుగుతున్నట్లు తెలిపారు.మాత శిశు ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలు,బాలింతలకు మంచి వైద్యసేవలు అందుతున్నాయని స్పష్టం చేశారు.కరీంనగర్‌కు 100 పడకల క్రిటికల్ కేర్ యూనిట్‌ను మంజూరు చేస్తున్నామని తెలిపారు.నీతి ఆయోగ్ ఇటివలే విడుదల చేసిన నివేదికలో,తెలంగాణ రాష్ట్రం ఎమ్‌బిబిఎస్ సీట్ల కేటాయింపులో ప్రథమ,పిజి సీట్ల కేటాయింపులో ద్వీతియ,వైద్యసేవలు అందిచడంలో తృత్వీయ స్థానంలో నిలిచిందని వెల్లడించారు.తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్‌కు చోటు లేదని స్పష్టం చేశారు.బిజెపి పరిపాలిస్తున్న రాష్ట్రల్లో వైద్యసేవల్లో చివరి స్థానంలో ఉందన్నారు.రాష్ట్రంలోని 33 జిల్లాల్లో క్యాన్సర్ సేవలను అందిస్తున్నట్లు వెల్లడించారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా వైద్యసేవల్లో ముందుండేలా కృషి చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేషంట్లకు మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని స్పష్టం చేశారు.ఈ తనఖీల్లో రాష్ట్ర బిసి సంక్షేమ,పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్,జడ్పీ ఛైర్మన్ కనుమల్ల విజయ,జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్,రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఛైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్,ఎమ్మెల్యే రసమయి బాలకిషన్,నగర మేయర్ సునీల్ రావు పాల్గొన్నారు.







## ఇరు జిల్లాల 'సరిహద్దు వివాదం' పరిశీలన

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :** జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల సరిహద్దుల సమస్య కొన్ని సం.లుగా కొనసాగుతుంది. గురువారం మెట్‌పల్లి మండలంలోని రంగరావుపేట, కమ్మర్‌పల్లి మండలంలోని చౌట్‌పల్లి గ్రామాల శివారులో ప్రజాప్రతినిధుల సమక్షంలో సరిహద్దులను ఇరు జిల్లాల అదనపు కలెక్టర్లు లత, చంద్రశేఖర్‌లు సంబంధితాధికారులతో సమావేశం ఏర్పాటు చేసి జెసిబిల సహాయంలో హద్దులను తవ్వించారు. దీంతో ఆయా గ్రామాలకు చెందిన కొందరు రైతులు సంవత్సరాలుగా రంగారావుపేట సర్వే నెం.44, చౌట్‌పల్లిలోని సర్వే నెం.307లోని పోడు భూములను సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు. సరిహద్దులు ఏర్పాటు చేయడం వలన సాగు చేసుకుంటున్న భూమి నిజామాబాద్ జిల్లాకు చెందినట్లు ఆధికారులు హద్దులు ఏర్పాటుచేయడంతో భూములను కొల్పోతున్నామని ఇరు జిల్లాల అధికారుల ముందు నిరసన వ్యక్తం చేశారు. రెండు గ్రామాల సర్పంచ్‌లకు సమస్యను వివరించి సర్వే నిర్వహించి



సమస్యను పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా పోలీసుల సహకారంతో హద్దులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఒ వినోద్‌కుమార్, తహసీల్దార్‌లు నడిమెట్ల సత్యనారాయణ, సురేష్, సర్వేయర్ శ్యామ్ సుందర్, ఆర్‌ఐ ఉమేష్, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో తగ్గిన నేరాలు

మొదటి పేజీ తరువాయి...

ప్రాణాంతక రోడ్డు ప్రమాదాలలో 82 మంది చనిపోయారని, అత్యాచారాలకు సంబందించి మొత్తం 38 కేసులు నమోదైనట్లు ఎస్పీ వివరించారు. గృహహింస కేసుల్లో 148 కేసులు కాగా గత ఏడాది కటే తగ్గాయని పెర్కొన్నారు. వరకట్న మరణాలు నాలుగు, ఆత్మహత్యలకు సంబందించిన కేసులు 269 అయ్యాయని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ చట్టానిని సంబందించిన 46 కేసులు, ప్రాపర్టీ రికవరీలో 76 కేసులు చేదించి 7 లక్షల 63 వేల విలువైన ఆస్తి రికవరీ చేసినట్లు తెలిపారు. సైబర్ నేరాలకు సంబందించి 63 కేసులు, కన్విక్షన్స్ లో ఒక నిందితునికి జీవిత ఖైదు మరో నిందితునికి ఐదు సంవత్సరాల జైలుశిక్ష, ఎనిమిది మందికి రెండు, ఒక సంవత్సరం జైలుశిక్ష విదించడం జరిగిందన్నారు. ఇసుక అక్రమ రవాణలో 355 కేసులు, డయల్ 100కు మొత్తం జిల్లాలో 17027 కాల్స్ అటెండ్ చేసి 320 కేసులు నమోదు చేయడం జరిగిందని రాహుల్ హెగ్డే తెలిపారు. పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేస్తున్న వారిపై 87 కేసులు పెట్టి 26 లక్షలకు పైగా విలువ గల రైస్‌ను సీజ్ చేశామన్నారు. జిల్లాలో తరచు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై మొత్తం 148 రౌడీషీట్లు అమలులో ఉన్నాయని తెలిపారు. మాజీ నక్సలైట్లపై నిఘా పెట్టి కేసులు పెట్టామని, అక్రమ వడ్డీ వ్యాపారస్తుల మీద ఎనిమిది కేసులు నమోదు చేసి 10 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. గుట్కా సంబందించి 21 కేసుల్లో 5 లక్షల 48 వేల 90 రూపాయల విలువ గల వాటిని సీజ్ చేశామని తెలిపారు. లోక్ అదాలతోలో 1161 కేసులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. డ్రంక్ డ్రైవ్ కేసుల్లో 9890 కేసులు నమోదు, ఈ చలాన్ విదానంలో 168238 కేసులు బుక్ కాగా 3 కోట్ల 58 లక్షల 51 వేల 400 రూపాయల జరిమానా విదించడం జరిగిందన్నారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణాలలో ట్రాఫిక్ నియంత్రణ బూత్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. పోలీస్, అన్ని వర్గాల ప్రజల సహకారంతో జిల్లాలో మొత్తం 2320 సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. షీటిమ్‌లు 117 అవగాహన సదస్సులు నిర్వహించి 9640 పిల్లలను చైతన్యపర్చినట్లు తెలిపారు. పోలీస్ శాఖ ఆద్వర్యంలో 48వ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు 4 రోజుల పాటు సిరిసిల్లలో నిర్వహించడం జరిగిందని ఇందులో 33 జిల్లాల నుంచి జట్లు పాల్గొనడం జరిగిదన్నారు. పోటీ పరీక్షలకు సిద్దమవుతున్న జిల్లాలోని యువతి, యువకులకు పోలీస్‌ల ఆద్వర్యంలో ఉచితంగా శిక్షణ అందించడం జరిగిందన్నారు. పోలీస్ నేస్తం అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి 291 అవగాహన సదస్సులు నిర్వహించి సాద్యమైన సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. కొత్త నేరాలను సమర్దవంతంగా ఎదుర్కొనడానికి పోలీస్ అధికారులు, సిబ్బంది పనితీరు మెరుగుపర్చాడానికి 219 శిక్షణ తరగతులు నిర్వహించామని ఎస్పీ తెలిపారు. గత ఏడాదితో పోల్చుకుంటే 2022 సంవత్సరంలో నేరాలు తగ్గాయని తెలిపారు. వచ్చే 2023లో కూడ ప్రజలందరికి మంచి కలగాలని ప్రజల దన, మాన ప్రాణాల రక్షణ కోసం అనుక్షణం పని చేస్తామని ఎస్పీ తెలిపారు. జిల్లాలోని ప్రజలందరికి నూతన సంవత్సర శుబాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య పాల్గొన్నారు.

# దత్తత తీసుకున్న పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి

మొదటి పేజీ తరువాయి...

**- దంపతులకు చట్టబద్ధమైన ఉత్తర్వులను అందజేసిన కలెక్టర్**

**కరీంనగర్ ప్రతినిధి,ప్రభాతవార్త:** పిల్లలు లేని దంపతులు,ఐసిపిఎస్ ద్వారా పిల్లలను దత్తత తీసుకోవడం మంచి నిర్ణయమని జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ అన్నారు.2016 నుంచి మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా పిల్లలను దత్తత తీసుకున్న 22 మంది దంపతులకు చట్టబద్ధమైన దత్తత ఉత్తర్వులను,గురువారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలను దత్తత తీసుకున్న తల్లిదండ్రులు,వారిని మంచి వాతావరణంలో పెంచాలని,చక్కటి విద్యా బుద్ధులు నేర్పించాలని కోరారు.పిల్లలు లేనివారు,అనధికారికంగా దత్తత తీసుకోకూడదని అన్నారు.చట్టబద్ధత లేకుండా పిల్లలను దత్తత తీసుకుంటే చెల్లదని పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా శిశు గృహాల్లో ఉన్న చిన్నారులను దత్తత తీసుకోవడం కోసం నిర్ణీత పత్రాలు జతచేసి,ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.దత్తత ఉత్తర్వులు తీసుకున్న వారికి,పిల్లలకు సంబంధించిన పుట్టినరోజు ధ్రువీకరణ పత్రాలను అందజేయాలని మున్సిపాల్ కమిషనర్‌ను ఆదేశించారు.అనంతరం దత్తత తీసుకున్న తల్లిదండ్రులతో కలెక్టర్ ముచ్చటించి,పిల్లల బాగోగులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో ప్రియాంక,జిల్లా సంక్షేమ శాఖ అధికారి సబిత,డిసిపిఓ శాంత,ఏవో డాక్టర్ నారాయణస్వామి,తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పథకాలే సెస్ ఎన్నికల విజయం



### -సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గోపు పర్శయ్య
### -సెస్ వైస్ చైర్మన్‌కు సర్పంచ్‌ల ఘనంగా సన్మానం

**కోనరావుపేట,ప్రభాతవార్తల**

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి పథకాలే సెస్ ఎన్నికల్లో డైరెక్టర్ విజయానికి బాసటగా నిలిచాయని సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గోపు పర్శయ్య అన్నారు. గురువారం కోనరావుపేట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పర్శయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వెంటే ప్రజలు ఉన్నారని జరిగిన సెస్ ఎన్నికలు నిదర్శనంగా నిలిచయన్నారు. అందుకే సెస్ ఎన్నికల్లో 15 స్థానాలకు మొత్తం డైరెక్టర్ల స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించారని అన్నారు. రైతుల కోసం కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా పథకాలు చరిత్రలో నిలుస్తాయన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నిన తెలంగాణ ప్రజలు కేసీఆర్ వెంటే ఉంటారన్నారు. అదేవిధంగా సెస్ డైరెక్టర్‌గా ఉన్న సమయంలో తిరుపతి రైతులకు, వినియోగదారులకు ఎనాలేని సేవలు చేశారనీ, అందుకే భారీ మెజార్టీతో తిరిగి ఈ ఎన్నికల్లో గెలిపించారని అన్నారు. మండల ప్రజల అదరణ ఎప్పటికి బీఆర్ఎస్ పార్టీతో పాటు తమ ఉండాలనీ, దానికి తగినట్టుగా ప్రజలకు సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం మండం లోని సర్పంచ్‌లు తిరుపతికి శాలువా కప్పి ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, సర్పంచ్‌లు వంశీరావు, శ్రీనివాస్, గంగాధర్, సంతోష్, సురేష్, జిన్న అనిల్, మంతెన సంతోష్, తిరుపతి, నాయకులు అనుపాటి బాపురెడ్డి, జీవన్‌గౌడ్, శ్రీనివాస్, తిరుపతి, శివ తదితరులు ఉన్నారు.

## సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్‌కు అభినందనల వెల్లువ

**కరీంనగర్ భగత్‌నగర్,ప్రభాతవార్త:**



రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన సర్దార్ రవీందర్ సింగ్, గురువారం మొదటి సారి కరీంనగర్ కార్యాలయనికి రావడంతో పలువురు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ శాలని, లెక్చరర్ గణేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాదవేణి, శ్రీనివాస్, గుంజపడుగు హరి ప్రసాద్, చంద్రశేఖర్ యాదవ్, వినయ్ తదితరులు ఉన్నారు.

## ఎస్‌యూ క్యాలెండర్-2023 ఆవిష్కరించిన విసి మల్లేష్

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:**



కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ(ఎస్‌యూ) క్యాలెండర్-2023ను, యూనివర్సిటీ విసి సంకసాల మల్లేష్ ఆవిష్కరించారు. గురువారం నగరంలోని శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్(విసి) ఛాంబర్‌లో యూనివర్సిటీ అద్యాపకులతో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎస్‌యూ డిగ్రీ పరీక్షల్లో 8మంది డిబార్

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:**

కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ(ఎస్‌యూ) డిగ్రీ పరీక్షల్లో 5గురు విద్యార్థులు డిబార్ అయినట్లు, యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీరంగ ప్రసాద్ ఒక ప్రకటనలో గురువారం పేర్కొన్నారు. యూనివర్సిటీ పరిధిలో నిర్వహిస్తున్న డిగ్రీ పరీక్షల్లో 3వ సెమిస్టర్ పరీక్షల్లో 5గురు విద్యార్థులు, మాల్ ప్రాక్టీస్ చేస్తూ పట్టుబడడంతో డిబార్ చేసినట్లు ఆ ప్రకటనలో ఆయన తెలిపారు.

## ధరణి దిగులుతో నవాబుపేటలో రైతు బలవణ్మరణం

**చిగురుమామిడి, ప్రభాతవార్త**



చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన బొల్లి రాములు (52) అనే రైతు క్రిమి సంహార మందు సేవించి ఆత్మహత్య చేసుకుని మరణించిన సంఘటన బుధవారం రోజున జరిగింది. పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బొల్లి రాములుకు ఉండబడే స్వంత వ్యవసాయ 43గుంటల భూమిలో 10గుంటలు ఇదే గ్రామానికి చెందిన వేరే వ్యక్తి పేరు మీద పడిందని, అట్టి భూమి తిరిగి తన పేరుమీద చేయమని ఎన్నిసార్లు అడిగిన సదరు వ్యక్తి పట్టా చేయపోవడంతో విసిగి పోయి ఆత్మహత్య చేసుకొని చనిపోయినట్లు మృతుడి భార్య బొల్లి రేణుక ఇచ్చిన ఫిర్యాధులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. రెవెన్యు ధరణి వచ్చిన తర్వాతే ఈ సమస్య వచ్చిందని, ఇక పది గుంటలు తన పేరు మీద కాదనే బెంగతో ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు అంటున్నారు. కరీంనగర్ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ రాములు చనిపోగా గురువారం రోజున సాయంత్రం నవాబుపేటలో అంత్యక్రియలు జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## పాఠశాలను సందర్శించిన మండల నోడల్ అధికారి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట మండలంలోని బాలికల ప్రాథమిక పాఠశాలను గురువారం ఎస్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి వీర సమ్మయ్య సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులు బోధించే బోధన పద్ధతులను పరిశీలించారు. అనంతరం పాఠశాలలోని అన్ని తరగతులను సబ్జెక్టుల వారీగా సామర్థ్యాల వారిగా పరిశీలించి పిల్లలు స్పందించిన తీరును చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆశించిన మొత్తం సామర్థ్యాలు పూర్తిస్థాయిలో ఫిబ్రవరిలోగా సాధించుటకు మండంలోని ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయురాలు శ్రీరామ్, మాధవి, ఉపాధ్యాయులు తాళ్ళ తిరుపతి, రౌతు జ్యోతి, ముక్కమల్ల సుజాత తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## సహాయ ట్రస్టు ఆధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

**మంథని - ప్రభాతవార్త**




చలికాలంలో చలితీవ్రతకు చాలామంది ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సహాయ ట్రస్టు ఆద్వర్యంలో పేదలకు దుప్పపట్లలను పంపిణీ చేశారు. గురువారం పట్టణంలోని పలుప్రాంతాలకు చెందిన వారికి ఈ దుప్పట్లను పంపిణీ చేశారు. స్థానిన గాంధీచౌక్‌లో ఉంటూ బొమ్మలు తయారు చేసే రాజస్తాన్ కళాకారులకు అదేవిధంగా కూచ్‌రాజ్‌పల్లిలోని నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. దేవళ్ల ఆశోక్‌కుమార్ సహాకారంతో ఈ దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ చారిటబుల్ ట్రస్టు అద్యక్షుడు మేడోగొని వెంకటేశ్, పెండ్యాల రామ్‌కుమార్, ట్రస్టు డైరక్టర్లు కొమురోజు సురేశ్, గీట్ల సాయిదీపక్‌రెడ్డి, మిరియాల సాగర్, కెక్కెర్ల అనిల్, నామని నగేశ్, రాపల్లి అఖిల్ , మిట్లపల్లి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సంఘం క్యాలెండర్ అవిష్కరణ

**మంథని - ప్రభాతవార్త**



ఉపాధ్యాయుల సంఘం ఎస్జీటి పెద్దపల్లి జిలా ్లకు చెందిన క్యాలెండర్‌ను మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ గురువారం అవిష్కరించారు. స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్దొన్న చైర్‌పర్సన్ ఈ క్యాలెండర్‌ను అవిష్కరించిరు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, ఎంఇవో దాసరి లక్ష్మి, సంఘం అద్యక్షుడు బైరెడ్డి శ్రీధర్‌రెడ్డితో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మెటిరీయల్ మేళాను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్

**మంథని - ప్రభాతవార్త**



మంథని పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం టీచింగ్ లర్నింగ్ మెటిరీయల్ వేళాను మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తయారు చేసిన వివిధ రకాల మెటీరీయల్ ను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, ఎంఇవో దాసరి లక్ష్మితో పాటు ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే లక్ష్యం

## అదనపు గదుల నిర్మాణంకు భూమిపూజ-పూదరి సత్యం



రామగిరి, డిసెంబర్29, ప్రభాతవార్త

గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని అందుకు నిదర్శనమని ఏఎంసీ చైర్మెన్ పూదరి సత్యనారాయణ గౌడ్ గురువారం అన్నారు. వివరాల్లోకి వెళ్ళిత రామగిరి మండలంలోని నాగేపల్లి సి బ్లాక్‌లో గల ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిలో భాగంగా మనఊరు మనబడి పథకంలో అదనపు గదుల నిర్మాణంకు తీర్మాణంను చేశారు. అందులో భాగంగా రూ.11లక్షల 96వేలు నిధులు మంజూరైనవి. ఈక్రమంలో ఏఎంసీ చైర్మెన్ పూదరి సత్యనారాయణడ్ గౌడ్, సర్పంచ్ కొండవేన ఓదేలు యాదవ్, వైస్ ఎంపిపి కాపురబోయిన శ్రీదేవిలు శంకుస్థాపనను చేశారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మెన్ పూదరి సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ పల్లెల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో కొరవడిన వివిధ అభివృద్ధి, గదుల కొరత దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా మనఊరు మనబడి పథకం పవేశపెట్టిందని అన్నారు. అందులో భాగంగా మన మండలంలోని వివిధ పాఠశాలల్లో అదనుపు గదుల నిర్మాణంలను గుర్తించి జిల్లా పరిషత్తు చైర్మన్ పుట్ట మధుకర్ సూచనలతో నిధుల మంజూరుతో ఆయా పాఠశాలల్లో ఇప్పట్టికే అభివృద్ధి పనులను ప్రారంభంచడం జరిగింద న్నారు. అదే విధంగా గురువారం నాగేపల్లి సి బ్లాక్‌లో గల ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణం చేప్పాట్టామన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శెంకేషి రవీందర్, గ్రామా శాఖ అధ్యక్షులు గద్దల శంకర్, వార్డు సభ్యులు దుద్ధిళ్ల రాజు, సట్ల రాజ్‌కుమార్, ఆలయ చైర్మెన్ వేగొలపు శ్రీనివాస్ గౌడ్, కొండవేన ప్రభాకర్ యాదవ్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిధర్ రెడ్డి, ప్రైమరీ ప్రధానోపాధ్యాయులు లక్ష్మినారాయణ, పంచాయితీ కార్యదర్శి సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్ ముప్పిడి నాగేష్, శ్రీనివాస్, రాజు, సుధాకర్, గణేష్, శంకర్, రాజేందర్, తదితరులున్నారు.

## కోరుట్ల వార్త

## స్నేహపూర్వక క్రికెట్ పోటీలో పోలీస్ జట్టు విజయం

### మంథని సీఐ సతీష్ క్రీడా ప్రతిభతో పోలీస్ విజయం

రామగిరి, డిసెంబర్29, ప్రభాతవార్త



మండలంలోని సెంటీనరీకాలనీలో జరిగిన స్నేహపూర్వక క్రికెట్ పోటీలో మంథని సీఐ గడిగొప్పుల సతీష్ క్రీడా ప్రతిభతో మంథని సర్కిల్ పోలీస్ జట్టు విజయం గురువారం సాధించింది. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని మంథని జెఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలోని మోక్షగుడం విశ్వేశ్వరయ్య క్రీడా మైదానంలో కళాశాల ఆధ్వర్యంలో స్నేహపూర్వక క్రికెట్ పోటీని నిర్వహించగా 12 ఓవర్లో 97పురుగులను చేశారు. కళాశాల విద్యార్థులు బ్యాటింగ్ చేసి కేవలం 85పరుగులు చేశారు. ఈక్రమంలో పోలీస్ జట్టు విజయం సాధించింది. అయితే పోలీస్ జట్టులో మంథని సీఐ సతీష్‌కి క్రీడాల్లో ఉన్న ప్రతిభతో అత్యధికంగా చేసిన 26పరుగులే పోలీస్ జట్టు విజయంకు దోహదపడ్డాయని కళాశాల ప్రిన్స్‌పాల్ బి.విష్ణువర్ధన్, తదితరులున్నారు. అనంతరం కళాశాల ప్రిన్స్‌పాల్ గెలిచిన జట్టుకు బహుమతులు అందజేశారు. అదే విధంగా సీఐ సతీష్, ప్రిన్స్‌పాల్ బి. విష్ణువర్ధన్‌లు మాట్లాడుతూ ఓడిపోయిన జట్టు పునర్‌పరిశీలించుకొని, మరోమారు పోటీల్లో విజయంకు ప్రతిభకపబర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి ఎస్సై కటికే రవిప్రసాద్, కళాశాల సిబ్బంది రవికూమార్, పింగిలి కృష్ణరెడ్డి, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులున్నారు.

## ఇసుక లారీలను అడ్డుకున్న బీజేపీ నాయకులు

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



మానేరు ఇసుక రీచుల నుండి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారని బీజేపీ నాయకుడు సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు లారీలను అడ్డుకున్నారు. దీంతో రహదారిపై పెద్ద ఎత్తున లారీలు నిలిచాయి. సమాచారం అందుకున్న ఎస్సై ఉపేందర్‌రావు ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అడ్డుకున్న వారిని అరెస్టు చేశారు. పర్యావరణ అనుమతులు లేనందున మానేరు నది నుండి ఇసుక తవ్వకాలు, రవాణా ఆపాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చెన్నై బెంచ్ ఆదేశాలను పట్టించుకోకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని ఆరోపించారు. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో ప్రజలు, ద్విచక్ర వాహనదారులు ఎంతోమంది ఇబ్బందులకు గురయ్యారు. లారీలను అడ్డుకునే అధికారం మీకు ఎక్కడిదని ఎస్సై వారించారు. ఏదైనా సమస్య ఉంటే అధికారులకు ఫిర్యాదు చేయాలని అన్నారు.

## అంతర్జాతీయ ఒలంపియాడ్ ఆంగ్ల పరీక్షలో పారమిత విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:



అంతర్జాతీయ ఒలంపియాడ్ ఆంగ్ల పరీక్షలో కరీంనగర్ పారమిత పాఠశాల విద్యార్థులు 10వ,29వ స్థానాలను కైవసం చేసుకున్నట్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆనంద్ కమలాకర్ ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. ఎస్ఓఎఫ్ ఒలింపియాడ్ ఆద్వర్యంలో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్న పారమిత విద్యార్థులు ఫుర్కాన్ షకీబ్ 10వ స్థానాన్ని,సఫాన్ మహమ్మద్ 29వ స్థానాన్ని సాధించి,తరువాత జరిగే పరీక్షలకు అర్హత సాధించినట్లు పేర్కొన్నారు.అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను,పాఠశాల అధినేత డాక్టర్ ప్రసాద్ రావు,డైరెక్టర్లు ప్రసూన,అనుకర్ రావు,వినోద్ రావు,హన్మంతరావు,ప్రశాంత్,తిరుపతి రావు,చంద్రసేనలు అభినందించారు.

## మండలస్థాయి టీఎల్ఎం మేళా

సుల్తానాబాద్, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు చేపట్టిన తొలిమెట్టులో భాగంగా గర్రెపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో



మండల స్థాయి టీఎల్ఎం మేళాను ఎంపీపీ బాలాజీరావు ప్రారంభించారు. అనంతరం మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ప్రదర్శించిన భోదనోపకరణాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరగోని సుజాతరమేష్, ఎంపీటీసీ పులి అనూష, ఎస్ఎంసీ చైర్మన్ సంపత్, ఎంఈఓ సురేందర్‌కుమార్, మండల్ నోడల్ అధికారి శశికాంత్, హెచ్ఎంలు మాధవిలత, విజయరావు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రీడ ప్రాంగణ స్థలం పరిశీలన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని కల్లూర్ గ్రామంలో క్రీడ ప్రాంగణం ఏర్పాటుకు ఎంపీడీఓ నీరజ,అర్.ఐ రాజం సర్పంచ్ వనతడుపుల అంజయ్య అధ్వర్యంలో అదర్శ, ప్రభుత్వ పాఠశాలలో క్రీడ ప్రాంగణం కొరకు స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రశాంత్, ఉపసర్పంచ్ సంకె రాకేష్,ఎంపీటీసీ చిట్నేని లతరమేష్,వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

మండలంలోని గుండారం పంచాయతీ పరిధిలోని రాజాపూర్ గ్రామానికి చెందిన దాసరి అజయ్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా 31వేల రూపాయల చెక్ మంజూరు అయ్యింది. ఈ మేరకు గురువారం మండలంలోని రాజాపూర్‌లో లబ్ధిదారునికి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి చెక్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, గుండారం గ్రామ అధ్యక్షుడు దండె కిషన్, నాయకులు మచ్చగట్టయ్య, నాయకులు రాచకొండ రవి, గడప క్రిష్ణమూర్తి, బొంతల ఓదెలు, ఇనగంటి మురళీ మనోహర్, నీల రాజయ్య, కందుల మధు, గొట్టె మల్లేష్‌లతోపాటు తదితరులున్నారు.

## వెంకటాపూర్‌లో ఉచిత పశువైద్య శిబరం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో జాతీయ సేవా పథకంలో భాగంగా కోరుట్ల వెటర్నరీ కళాశాల అధర్యంలో ఉచిత పశువైద్య శిబరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైనా ఎంపీపీ తోట నారాయణ మాట్లాడుతూ ఉచిత పశువైద్య క్యాంపు గ్రామ రైతులు సద్వినియోగించు కోవాలని సూచించారు. పడిగేదెలకు పలు పరీక్షలు నిర్వహించి వైద్యం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోట శారద లింగారెడ్డి,ప్రొఫెసర్లు కృష్ణప్రసాద్,అరుణకుమారి,మండల పశువైద్యాధికారి ధీరజ్,పశువైద్యకళాశాల ఆచార్యలు, విద్యార్థులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహణ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలం లోని కల్లూర్ గ్రామంలో అయిల్ ఫామ్ సాగు పై ఉద్యానశాఖ ఫీల్డ్ అధికారి బి.రమేష్ రైతులకు అవగాహణ కల్పించారు. సందర్భంగా అయిల్ ఫామ్ మొక్కలపై 90 శాతం సబ్సిడి అందిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ వనతడుపుల అంజయ్య,మాజీ వైస్ ఎంపీపీ ఎం.అనందం,రైతులు నర్సయ్య దేవెంధర్, కోమురయ్య, జగన్‌రావు, రాజరెడ్డి,

జగిత్యాల వార్త

# రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ నిధులను దారి మళ్లించడం దారుణం

## పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలి

### గొల్లపల్లి మండల కాంగ్రెస్ సర్పంచుల నిరసన-ఎంపిడివోకు వినతి

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివోకు వినతిపత్రాన్ని అందించిన మండల కాంగ్రెస్ నాయకులు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చేటువంటి 15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామ సర్పంచులకు తెలియ కుండా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించడాన్ని నిరసిస్తూ మండల కార్యాలయం వద్ద బుధవారం కాంగ్రెస్ సర్పంచులు నిరసన తెలియజేశారు. గొల్లపల్లి గ్రామ సర్పంచ్ నిశాంత్‌రెడ్డి మాట్లాడుతూ గడిచిన 11 నెలల నుండి కేంద్ర ప్రభుత్వం ద్వారా గ్రామ పంచాయతీలకు ఇవ్వవలసిన నిధులు రావడం లేదు. గడిచిన 5 నెలల నుండి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గ్రామ పంచాయతీలకు రావలసిన నిధులు రావడం లేదని వాపోయారు. అదేవిధంగా గ్రామ పంచాయతీకి సంబంధించిన పారిశుధ్య



కార్మికులకు వేతనాలు ఇవ్వడానికి ఇబ్బందికరంగా మారింది. గ్రామ పంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్‌కు కిస్తీలు, డైరీ మెయింటేనెన్స్ చేయ లేక పోతున్నామని వాపోయారు. కావునా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న గ్రామ పంచాయతీ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి సర్పంచ్ ముస్కు నిశాంత్‌రెడ్డి, భీమ్‌రాజ్‌పల్లి సర్పంచ్ రేవల్ల సత్య నారాయణ గౌడ్, ఇబ్రాహీంపల్లి సర్పంచ్ చిర్ర గంగాధర్, అబ్బాపూర్ సర్పంచ్ పురంశెట్టి పద్మవెంకటేష్, శంకర్రావుపేట సర్పంచ్ సరసాని రాజ్యలక్ష్మి, తిరుపతిరెడ్డి, పాల్గొన్నారు.

## అయ్యప్ప దీక్షాపరులకు ఎమ్మెల్సీ భిక్ష ఏర్పాటు

### ఆలయంలో ప్రత్యేక పూజలు...

*జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవనరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అయ్యప్ప దీక్షాపరులకు భిక్ష ఏర్పాటు చేశారు. దీక్షా పరులను పేరుపేరునా పలుకరిస్తూ అన్నం వడ్డించారు. శబరిమలకు వెళ్తున్న దీక్షా పరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, తాటిపర్తి చంద్రకృష్టారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేంధర్, పుప్పాల అశోక్, స్రామాట్, రమేష్‌రావు, సీనియర్ నాయకులు, తాటిపర్తి దేవేంధర్‌రెడ్డి, వర్తక సంఘం అధ్యక్షులు కమటాల శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య, కచ్చు హరీష్, తాడేపు రమణ పాల్గొన్నారు.

## హరి అశోక్ కుమార్‌కు మాతృ వియోగం

*జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :*

టిబిసి జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తల్లి పుప్పాల అనసూయ(90) సాయంత్రం 5 గంటలకు గుండె పోటుతో మృతి చెందారు. స్వాతంత్ర్య సమరయోధులు పుప్పాల నారాయణ సతీమణి పుప్పాల అనసూయ. ఆమె మృతిపట్ల జగిత్యాల, కోరుట్ల, ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్, జిల్లా పరిషత్ ఛైర్మన్ దావ వసంతసురేష్, టీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్, రెవెన్యూ జిల్లా అధ్యక్షుడు వకీల్, పలు సంఘాల ప్రతినిధులు వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## సమస్యలపై ఆర్జీ 2 జిఎంకు వినతి

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



సింగరేణి ఆర్జీ 2 పరిధిలో సెక్యూరిటీ సిబ్బందికి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని జిఎం ఎ.మనోహర్‌కు టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ గురువారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఎస్అండ్ పిసి డిస్ట్రిబ్యూషన్ రూము వద్ద రేకుల షెడ్, పార్కింగ్ షెడ్, తాగునీటి వసతి కల్పించాలని, ఎంసిపి 1, 2 పోస్టులో విసీలు ఏర్పాటు చేయాలని, ఇతర పోస్లుందరూ వేసవి కాలంలో కూలర్స్ ఏర్పాటు చేయాలని, హంప్టీ, ఎంవిటిసి, డిస్పెన స్సరీలో గార్డ్ రూమ్ ఏర్పాటు చేయాలని తదితర సమస్యలపై ఈ వినతి పత్రం ద్వారా కోరారు. వినతి అందించిన వారిలో ఎస్అండ్‌పిసి ఫిట్ సెక్రటరీ జాడి వెంకటి, ఈదునూరి మహేందర్, ఐ.శ్రీనివాస్, రవి కుమార్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిక్ బాక్సింగ్ పోటీలో మానస స్కూల్ విద్యార్థులు

*జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :*



వాక్కు ఇండియా కిక్ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మన జగిత్యాల జిల్లాలోని నేషనల్ కిక్ బాక్సింగ్ ట్రైనింగ్ క్యాంప్ అండ్ బెల్డ్ గ్రేడింగ్ ప్రోగ్రాం ఈనెల 24వ డిసెంబర్ తారీఖు నాడు విరుపాక్షి గార్డెన్‌లో ఈ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. మన జగిత్యాల జిల్లా మానస హైస్కూల్‌కి చెందిన విద్యార్థులు 79 మంది పాల్గొని అందరూ సర్టిఫికేట్స్ అండ్ బెల్టు సాదించుకు న్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, వాక్కుల ఇండియా కిక్ బాక్సింగ్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్ అగర్వాల్, వాక్కు ఇండియా చీఫ్ కోచ్ సి.సురేష్‌బాబు, విద్యార్థులందరికీ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. అందరూ విద్యార్థులు మంచిగా న్యూ టెక్నిక్స్ కొత్త పద్ధతిలో నేర్చుకొని అందరికీ బెల్టు సర్టిఫికేట్స్ సాధించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం జగిత్యాల జిల్లా కిక్ బ్యాకింగ్ అసోసియేషన్ అండర్లో జరిపారు. ఈ పాఠశాల ప్రిన్సిపల్ రజితారావు, కరాటే మాస్టర్ రామాంజనేయులు, విద్యార్థులను అభినందించారు.

## మల్లన్నపేట పాఠశాలలో మండల స్థాయి టిఎల్‌ఎం మేళా

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట జెడ్పిటిసి పాఠశాలలో ఎఫ్‌ఎల్‌ఎన్ కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి టిఎల్‌ఎం మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో జమునదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు చేపట్టిన తొలిమెట్టులో భాగంగా గొల్లపల్లి మండలంలో టిఎల్‌ఎం మేళా నందు మండలంలో 40 పాఠశాలల నుండి 150 టిఎల్‌ఎంలను ప్రదర్శనలో తెలుగు, ఇంగ్లీష్, మాథ్యమెటిక్స్, సైన్స్ సబ్జెక్టులలో ప్రదర్శనకు ఉంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గొల్లపల్లి మండల ఎంఈవో జమున దేవి, ఎస్ఓ రాజయ్య, ఎఫ్‌ఎల్‌ఎన్ నోడల్ అధికారి సులోచన, వసంత్‌రావు, సర్పంచ్ గంగనర్సయ్య, కాంప్లెక్స్ నోడల్ అధికారులు సులోచన, వసంత్‌రావు, సర్పంచ్ నర్సయ్య, ఎంపిటిసి రాజన్న హాజరయ్యారు. ఈ టిఎల్‌ఎం మేళాలో మండలం నుంచి జిల్లాకు 5 టిఎల్‌ఎంలు సెలెక్ట్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

## పంచాయతీ నిధుల మళ్లింపు దారుణం

### వైఎస్సార్ టిపి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ

*జగిత్యాల,ప్రభాతవార్త :*



పంచాయతీలకు వచ్చిన కేంద్ర నిధులను ప్రభుత్వం మళ్లించడం దారుణమని, ఈ చర్యలకు పాల్పడిన ఉద్యోగులపై కేసులు నమోదు చేయాలని వైఎస్సార్ టిపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చెదల సత్యనారాయణ అన్నారు. గురువారం స్థానిక వైస్సాఆర్ టిపి కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి అధ్యక్షులు సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చెదల సత్య నారాయణ మాట్లాడుతూ కేంద్రం నుంచి గ్రామ పంచాయతీలకు వచ్చిన నిధులను మళ్లించడం చీటర్లు చేసేపని అని ప్రభుత్వాలు చేసే పని కాదన్నారు. ప్రభుత్వ ఆదేశాలతో నిధులను మళ్లింపు పనికి పూనుకొన్న అధికారులపై సైబర్ నేరాల క్రింద కేసు నమోదు చేయాలని సత్యనారాయణ డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను చేపడుతున్న సర్పంచులు బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకొంటున్నారని ఇవన్నీ ప్రభుత్వ హత్యలేనని అన్నారు. గ్రామ పంచాయతీలకే నిధులను ఇస్తోందని అన్నారు. ప్రభుత్వానికి నిధుల సేకరణ చేతకాకపోతే రాజీనామా చేయాలని సత్యనారాయణ సూచించారు. సర్పంచులకు ఎస్సార్టీపి అండగా ఉంటుందని చెదల సత్యనారాయణ చెప్పారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఇంచార్జీ కాముని గంగాధర్, ధర్మపురి ఇంచార్జీ రాజమ్మ, ప్రేమ్ సాగర్, వినయ్ రెడ్డితో పాటు పట్టణ, మండల అధ్యక్షులు ఉన్నారు.

## కుక్కల దాడిలో గొర్రెలు మృతి

### -బాధితుడికి రూ.80వేలు నష్టం -సుద్దాలలో ఘటన

*కోనరావుపేట,ప్రభాతవార్త*



కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో కుక్కల దాడిలో గొర్రెలు మృతి చెందాయి. గురువారం గ్రామానికి చెందిన కాశవేణి రాయలింగం గొర్రెలను మేతకు తీసుకవెళ్లి సాయంత్రం పూట షెడ్‌కు తీసుకవచ్చాడు. ఈ క్రమంలో ఒక్కసారి షెడ్ పై కుక్కలు గొర్రెల మంద పై డాడికి పాల్పడ్డాయి. ఈ దాడిలో 12 గొర్రెలు మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు. ఈ దాడిలో బాధితునికి రూ.80 వేల నష్టం వాటిల్లిందని వాపోయాడు. తనకు నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వం అదుకోవాలని రాయలింగం కోరాడు. పక్షం రోజుల క్రితం రాయలింగం సోదరుడు వెంకటయ్యకు చెందిన గొర్రెలను సైతం కుక్కలు దాడి చేయడంతో 8 మృతి చెందాయని తెలిపాడు. గ్రామంలో కుక్కల బెడద తీవ్రంగా ఉందనీ, ఇప్పటికైనా గ్రామ పంచాయతీ కుక్కల బెడదల లేకుండా చేయాలనీ స్థానికులు కోరారు.

మెటుపల్లి వార్త

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

## కాల్వశ్రీరాంపూర్ ఎంపీపీ, జడ్పీటీసీ



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాలల్లో అంకితభావం కలిగిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయుల చేత చక్కని విద్యాబోధన జరుగుతోందని,ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాల్వశ్రీరాంపూర్ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్,జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డిలు కోరారు. గురువారం కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో నిర్వహించిన మండల స్థాయి టిఎల్ఎం మేళాను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు కృత్యాధారభోధన ద్వారా పిల్లల్లో విషయ పరిజ్ఞాన్ని పెంపొందిస్తూ ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నారని,తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని వారు కోరారు.తొలివిడతగా సుమారు 7000 కోట్లతో తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలను అద్భుతంగా తయారు చేస్తోందని,వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు ఉచితంగా స్కూల్ బ్యాగులు,షూస్,టై,బెల్టులు,గుర్తింపు కార్డులను అందజేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తుంద న్నారు. అనంతరం వారు టిఎల్ఎం మేళాలో మండలంలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తయారు చేసిన టీచింగ్ లెర్నింగ్ మేటీరియల్‌ను వీక్షించారు. ఒకరి కంటే ఒకరు పోటీ పడుతూ చక్కని టీఎల్ఎం తయారు చేసిన మండల ఉపాధ్యాయులను వారు అభినందించారు. ఉపాధ్యాయులు తయారు చేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీ రియల్ పలువురని ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో కాల్వశ్రీ రాంపూర్ సర్పంచ్ ఆడెపు శ్రీదేవి రాజు, ఉపసర్పంచ్ కరుణాకర్ రావు, ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య, తొలిమెట్టు మండల నోడల్ అధికారి యర్రా రమేష్, కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు సుదర్శనం, మదు,రిసోర్స్ పర్సన్లు ఈర్ల సమ్మయ్య, వేణుగోపాల్, స్వప్న,దేవేందర్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, సీఆర్పీలు కె.చందర్,ఉయ్యాల వీరయ్య, కుంట కుమార స్వామి, కె.చంద్రకళ,జాలిగం రమేష్, సుంకరి రమేష్, పిల్లలు,వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పలువురు పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్ల పంపిణి

**రామడుగు ప్రభాతవార్త:**



మండలంలోని గోపాల్‌రావుపేట లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో గురువారం పేద ప్రజలకు బియ్యం దుప్పట్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ రిక్కల నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు అంబేద్కర్ భవన్ సభ్యులకు సిమెంట్ బెంచ్ విరాళంగా ఇచ్చి పేదలకు బియ్యం, బ్లాంకెట్స్ పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా జిఎస్‌టి కో ఆర్డినేటర్ లయన్ సింహరాజు, కోదండరాములు, రీజియన్ చైర్మెన్ సామ ఎల్లారెడ్డి, జోన్ చైర్మెన్ కర్ర శ్యామ్‌సుందర్‌రెడ్డి, లయన్స్ క్లబ్ అద్యక్షులు చాడ దామోదర్ రెడ్డి, లయన్ కొడిమ్యాల వెంకటరమణ, డైరెక్టర్స్ సతీష్, ముదుగంటి రాజిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పీచువిలాసరెడ్డి,దుండ్ర మల్లారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి

### ఎంపీపీ కూసుమట్ల రమాదేవి

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



రైతులు ప్రతిసారి వరి సాగు చేయడం కన్నా లాబాలు వచ్చే ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలని జూలపల్లి ఎంపీపీ కూసుమట్ల రమాదేవి అన్నారు. గురువారం కోనరావుపేట గ్రామంలో ఆయిల్ ఫాం పంటలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో ప్రత్యూష మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంటపై ప్రభుత్వం సబ్సిడీస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆయిల్ ఫామ్ పంటకు అన్ని నేలలు అనుకూలంగా ఉంటాయన్నారు. రైతులు ఆయిల్ ఫామ్ పంటపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రీవాణి తిరుమల ఇండస్ట్రీస్ సీఈవో కేస్ కళ్యాణ్ హెచ్‌ఓ జ్యోతితో పాటు రైతులు పాల్గొన్నారు.

## అంటరానితనం నిర్మూలన మనందరి బాధ్యత

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**

అంటరానితనం నిర్మూలన మనందరి బాధ్యతని కమాన్‌పూర్ తహాశీల్దార్ దత్తు ప్రసాద్ అన్నారు. కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సర్పంచ్ నీలం సరిత శ్రీనివాస్ అధ్యక్షతన గురువారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా తహాశీల్దార్ దత్తు ప్రసాద్ హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో ఒకరు తక్కువ, ఒకరు ఎక్కువ కుల మత తారతమ్యం బేధాలు లేకుండా అందరూ కలిసి మెలిసి జీవించాలని అన్నారు. రెండు గ్లాసుల విధానం దేవాలయాలలో ప్రవేశం వంటి విషయాలలో వివక్షత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఆయన వెంట ఎంపిడిఓ విజయ్ కుమార్, ఆర్ఐ సముదాని, హెడ్ కానిస్టేబుల్ రహీం, కుక్క రవి, కుక్క చంద్రమౌళి, నక్క శంకర్, గుడిసెల స్వామి, మల్యాల తిరుపతి, కార్యదర్శి మింగాని హరీష్, కారోబార్ నరేష్ తదితరులున్నారు.

## అంటూరానితనాన్ని రూపుమాపాలి

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**



మండలంలోని మొట్లపల్లి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అనుపమరావు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు కలిసి మెలసి ఉండాలని,అంటూరానితనంపై అవగాహన కల్పించారు. పౌరహక్కుల దినోత్సవంపై ప్రజలకు అవగాహన కల్పించారు. నిరక్షరాస్యత వల్లే భేదాభిప్రాయాలు వస్తున్నాయన్నారు. పూర్వంలో ఉన్న రెండు గ్లాసుల విధానాన్ని విడనాడాలి.ఒక గ్లాస్ విధానాన్ని తీసుకురావాలని అన్నారు. అప్పుడే సంపూర్ణ అక్షరాస్యతతో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్యామ్,డిటి సాయి కృష్ణ,ఆర్ఐలు ఉదయ్‌శ్రీ,వైశాలి,జిలుకర రాకేష్,సంపత్,వార్డు సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## జగ్గాసాగర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కలెక్టర్‌కు వినతి

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**



జగ్గాసాగర్ గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ప్రభుత్వం ప్రకటించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు జగ్గాసాగర్ గ్రామ, పరిసర గ్రామాల ప్రజలు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ అన్ని ప్రాంతాలకు పాలన సజావుగా సాగడానికి తెలంగాణ ప్రభుత్వ పథకాలను మరింత చెరువ కావడానికి విద్య, వైద్యం, రవాణా మార్కెటింగ్ అన్ని రంగాలలో ప్రజలకు అందుబాటులో ఉండడానికి మండాలలు ఏర్పాటు చేస్తున్న తరుణంలో మెట్‌పల్లి మండలంలో మారుమూల గ్రామాలైన జగ్గాసాగర్, రామలచ్చక్కపేట, కొండ్రికర్ల, కొనరావుపేట, ఆత్మనగర్, ఆత్మకూర్, పాటిమీది తండా, మెట్లచిట్టాపూర్, విట్టంపేట గ్రామాల గ్రామ పంచాయితీ బాడీ, గ్రామ ప్రజలను కలిపి సమీప గ్రామమైన, అన్ని గ్రామాలకు చేరువలో ఉన్న జగ్గాసాగర్ గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరారు. మండల కేంద్రంగా ప్రకటించని యెడల ఇట్టి పైన తెలిపిన గ్రామాలకు మండల కేంద్రంలో వెలసి ప్రభుత్వ కార్యాలయాల వల్ల ఎన్నో సౌకర్యాలు కల్గును. జగ్గాసాగర్ గ్రామ శివారులో మండల కే ంద్రానికి అనుకూలంగా ఉన్న ప్రభుత్వ స్థలాలు ఉన్నాయి. జగ్గాసాగర్ గ్రామాన్ని మండలంగా ప్రకటించని యెడల జగ్గాసాగర్ గ్రామ పరిధిలో గల గ్రామాలను మెట్‌ఫల్లి మండలంలో యథావిధిగా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గాసాగర్ , పరిసర గ్రామ ప్రజలు, నాయకులు పల్లికొండ ప్రవీణ్, పుల్ల సాయగౌడ్, కల్లెడ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**



కమాన్‌పూర్ పంచాయతీ పరిధి సుభాష్‌నగర్‌కు చెందిన ఐలి రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు బోనాల వెంకటస్వామి, సుందరం ఫౌండేషన్ అధ్యక్షులు బోనాల మల్లయ్య ఆదేశాల మేరకు 25కేజీల బియ్యాన్ని గురువారం అందించారు. ముందుగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట ఉప సర్పంచ్ బొజ్జ సాగర్, వార్డు మెంబర్ జంగపల్లి లక్ష్మణ్, గుంపుల రవితోపాటు కుటుంబ సభ్యులు తదితరులున్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో సాధారణ కౌన్సిల్ సమావేశం

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ అధ్యక్షతన సాధారణ సమావేశం గురువారం జరిగింది. ఇట్టి సమావేశంలో కౌన్సిల్ సభ్యులందరూ పాల్గొన్నారు. కాగా 5వ వార్డు కౌన్సిలర్ లంక గంగాధర్



మాట్లాడుతూ 5వ వార్డు ఆరపేటలో రిక్వెస్ట్ బస్‌స్టాప్ ఏర్పాటు చేయాలని కోరారు. 2వ వార్డు కౌన్సిలర్ యామ రాజయ్య, 14వ వార్డు కౌన్సిలర్ ఆర్మూర్ పోచయ్యలు మాట్లాడుతూ కార్యాలయ సిబ్బంది పారిశుధ్య విభాగంకు సంబంధించిన వాహనాల మరమ్మత్తుల యొక్క బాధ్యత ఎవరు వహిస్తున్నారో తెలపాలని కోరగా..ప్రభుత్వ కార్యాలయ ఉత్తర్వుల ప్రకారం ఇంజనీరింగ్ విభాగం టెక్నికల్ ఆదికారి బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు కమీషనర్ తెలిపారు. అనంతరం 25వ వార్డు కౌన్సిలర్ మర్రి సహదేవ్ మాట్లాడుతూ గ్రీన్ బడ్జెట్‌కు సంబంధించిన కార్మికుల వేతనాలు రూ.12వేల నుండి రూ.15600లకు పెంచాలని కోరారు. అలాగే 6వ వార్డు కౌన్సిలర్ బంగారుకాళ్ళ కిషోర్ మాట్లాడుతూ కార్యాలయ ఆదాయం పెంచుట కొరకై కారా ్యలయ ధృవపత్రాల పన్నులను పెంచాలని, కూల్చబడిన భవనాల శిథిల వ్యర్థాలను తొలగించుటకు తగిన రుసుం వసూలు చేయాలని కోరారు. కాగా ఇట్టి విషయాలకు చైర్‌పర్సన్ ఆమోదం తెలిపారు. ఇట్టి సాధారణ సమావేశంలో ప్రవేశపెట్టిన 15అంశాలను కౌన్సిల్ సభ్యులందరూ అంశాల వారిగా చర్చించి ఏగ్రీవంగా ఆమోదించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ ఆధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల బిల్లులు మంజూరు చేస్తారా....?

**రామడుగు ప్రభాతవార్త:**




గ్రామాల్లో తాము చెపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులు ఎప్పుడు మంజూరు చేస్తారని మండల సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కలిగేటి కవిత అద్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామడుగు సర్పంచ్ పంజాల ప్రమీల మాట్లాడుతూ తాము అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి గ్రామంలో వైకుంఠదామం నిర్మించి రెండెళ్లు పూర్తవుతున్న నిధులు మంజూరు చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లోని అంగన్‌వాడి కేంద్రాలలో తాత్కలిక మరమ్మత్తులు చేయాలంటే ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంలేదని సర్పంచ్‌లు మండిపడ్డారు. గ్రామాల్లోకి వివిధ శాఖల ఉన్నత అధికారులు వస్తే ఎంపిటిసిలకు ఎందుకు సమాచారం ఇవ్వడం లేదని దేశరాజ్‌పల్లి ఎంపిటిసి సభ్యులు వంచ మహేందర్ రెడ్డి ప్రశ్నించారు. వెంకట్రావుపల్లి గ్రామంలో సిసి రోడ్డు నిర్మించి రెండెళ్లు పూర్తవుతున్న ఇప్పటికి పంచాయతీ రాజ్ శాఖ అధి కారులు ఎందుకు ఎంబి రికార్డు చేయడం లేదని సర్పంచ్ జవ్వాజి శేఖర్ అధికారులను నిలదీశారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ ఎన్ఆర్ మల్హోత్ర, తహసీల్దార్ రాజ్ కుమార్, మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతి, వివిధ శాఖల అధికారులు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పాల్గోన్నారు.




## మీనాక్షి ఆసుపత్రి క్యాలెండర్ ఆవిష్కరణ

**చొప్పదండి ప్రభాతవార్త:**

కరీంనగర్ నగరంలోని మీనాక్షి మల్టీ స్పెషలిటి ఆసుపత్రి యాజమాన్యం రూపోందించిన 2023 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.



ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణ మద్య క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీ బాష్యం నవ్య కుమార్‌లు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్బంగా పలువురు భక్తులు మాట్లాడుతూ మీనాక్షి ఆసుపత్రి అందిస్తున్న వైద్య సేవలకు వెలకట్టలేమని కనిపించే దేవుల్లే ఈ వైద్యులని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు బాష పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర అద్యక్షులు సంబోజి శేఖర్, ట్రస్మా రాష్ట్ర ఉపాద్యాక్షులు పుల్యాల లక్ష్మారెడ్డి, విశ్రాంత ఉద్యోగి జనార్ధన్, మాల మహానాడు నాయకులు దొంత సురేందర్, ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ రవికుమార్, సదానందం, ఇంచార్జి ఎడ్ల సురేందర్, పాల్గోన్నారు.

## సిరిసిల్లలో అన్యువల్ జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో గెలుపొందిన సీనియర్ విద్యార్థులు

**జగిత్యాల,ప్రభాతవార్త :**




జగిత్యాల కృష్టానగర్‌లో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌కి చెందిన సీనియర్ విద్యార్థులు సిరిసిల్ల జిల్లా ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న తెలంగాణ శ్రీ చైతన్య విద్యా సంస్థల అన్యువల్ జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో బుధవారం,గురువారం పాల్గొన్నారు.ముఖ్య అతిథిలుగా శ్రీ చైతన్య విద్యాసంస్థల డిజిఎం లక్ష్మణ్‌రావు,ఆర్ఐ రాజు.టిఎసి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ పోటీలలో జగిత్యాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి,చెస్‌లో మొదటి బహుమతి 9వ తరగతి ప్రణయ్,క్యారంలో రెండవ బహుమతి 9వ తరగతి పి.హర్షిత్,8వ తరగతి టి.హర్షిత్‌గర్ల్స్ కార్యంలో 9వ తరగతి శ్రీజ,8వ తరగతి రక్షిత,బహుమతులు సాధించారు.కోకో మొదటి స్థానంలో ఆద్యంతం అత్యంత దూకుడు ప్రదర్శించి 8-3 పాయింట్లులతో బాలికల విభాగంలోని విజయకేతనం ఎగురవేశారు.సిద్దిపేట, మంచిర్యాల జోన్లలో 21 బ్రాంచ్‌లు పాల్గొన్నాయి. ఆద్యంతం టోర్నమెంటులో అన్ని క్రీడలలో బహుమతులు పొంది టోర్నమెంట్ ఓవరాల్ ఛాంపియన్షిప్‌గా నిలిచి బహుమతి పొందిన విద్యార్థులందరినీ ప్రిన్సిపల్ సచిన్ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.ఈ పోటీలు విద్యార్థుల మానసిక వికాసానికి తోడ్పడుతాయని జగిత్యాల బ్రాంచ్ ప్రిన్సిపల్ సచిన్ తెలియజేశారు.ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్స్ ప్రవీణ్,నాయుడు,శివ కోటేశ్వరరావు,సిరిసిల్ల సీఐ అనిల్‌కుమార్,విద్యార్థులకు బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.విద్యార్థులు అన్ని రంగాలలో విజయం సాధించేలా కృషిచేసిన పిఈటిలను ఉపాద్యాయులు తల్లిదండ్రులు అభినందించారు.

## స్వయం ఉపాధి ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు దోహదం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



సింగరేణి సేవా సమితి ద్వారా నిర్వహిస్తున్న వృత్తి విద్య శిక్షణ కోర్సులు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు దోహదం పడుతాయని ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ అన్నారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో 2022-23 సంవత్సరానికి గాను టైలరింగ్, మగ్గం, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్ కోర్సులు, యోగా తరగతులను గురువారం స్థానిక మ్యూనిటీ హాల్‌లో జిఎం ఎ.మనోహర్, సేవా అధ్యక్షురాలు సవిత మనోహర్ గురువారం ప్రారంభించారు. ఉద్యోగుల కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజల అభ్యున్నతికి సింగరేణి సంస్థ ఎనో ౧ నిధులు వెచ్చించి కృషి చేస్తుందని, ప్రతీ ఒక్కరూ ఇలాంటి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, సేవా ఫ్యాకల్టీలు క్రాంతి, రాజేశ్వరీ, వెంకట లక్ష్మి, మంజూల, లత, సుజాత, లత, పద్మ, సునీత, యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీ మహిళలున్నారు.

## ఈత ఖర్జూర చెట్లను పెంచాలని సర్పంచ్‌కు వినతి

**రామడుగు ప్రభాతవార్త:**



గీత కార్మికుల జీవనోపాధి కోసం మండల కేంద్రంలో ఈత ఖర్జూర చెట్లను పెంచాలని రామడుగు గీత పారిశ్రామిక సహాకార సంఘం సభ్యులు గురువారం సర్పంచ్ పంజాల ప్రమీల జగన్‌మోహన్‌గౌడ్ పంచాయతి సెక్రటరీ రెవంత్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. సుమారు 88 కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా గీత వృత్తిపైన ఆదారపడి జీవనోపాధి పొందుతున్నాయని వారి సౌలభ్యం కోసం గ్రామ పంచాయితి నర్సరీ ద్వారా ఈత, కర్జూర, గిరక తాటి మొక్కలను చెరువులు కుంటుల కట్టలపైన లక్ష్మిపూర్ కాలువ ఒడ్డున ఉపాధి హామీ పథకం క్రింద మొక్కలను నాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనుపురం తిరుపతి, అనుపురం శంకర్, పంజాల శ్రీనివాస్, పర్శరాములు, వెంకటేష్, శ్రీకాంత్, మనోజ్, రవి తదితరులు పాల్గోన్నారు.

## టిఎల్ఎం మేళాను ప్రారంబించిన ఎంపీపీ స్రవంతి

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

ప్రాథమిక విద్యను పటిష్టం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన తొలిమెట్టు టిఎల్ఎం మేళాను గురువారం ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్రవంతి మాట్లాడుతూ తెలుగు పరిసరాలు విజ్ఞానం విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు చేసిన అభ్యాసన పరికరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి సుదర్శనం,కాంప్లెక్స్ మోడల్ ఆఫీసర్ జీవన్‌రెడ్డి, రిసోర్స్ పర్సన్ బొల్లం ప్రవీణ్,భాస్కర్, సంతోష్‌రెడ్డి, నవీన్,శ్రీనివాస్, కిరణ్, సెక్టోరియల్ ఆఫీసర్ షేక్,డిఆర్పి డిఎస్‌రావు,ఎమ్మార్సీ స్టాఫ్ శిరీష, శ్వేతలు పాల్గొన్నారు.

## అంటారానితనం పాటిస్తే కఠిన చర్యలు

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

గ్రామాల్లో అంటారానితనం పాటిస్తే చట్టం ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని ఎలిగేడు డిప్యూటీ తహసీల్దార్ రాముడు అన్నారు. గురువారం ఎలిగేడు మండల బురహాన్‌మియాపేట గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా ఎస్సీకాలనీలో తిరిగి గ్రామంలో ఎవరైనా వివక్ష రెండు గ్లాసుల పద్ధతి అవలంబిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో అందరూ ఐక్యంగా ఉండి అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండయ్య,రాజా,ఎంపీఓ అనిల్‌రెడ్డి,ఆర్ఐ రజిత,కార్యదర్శితో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి మండలంలోని పలువురు లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పంపిణి చేశారు. ఈ మేరకు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 76 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేసి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎన్నో నిరుపేదలకు బాసటగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిలుక రవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, లోక రాజేశ్వర్ రెడ్డి, వెల్మశ్రీనివాస్ రెడ్డి, మండల తహసీల్దార్ అంబటి రజిత, ఆర్ఐ అరుణ్‌కుమార్, పలువురు కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గోన్నారు.

## ఆర్జీ 2 ఏరియాలో పర్యటించిన లేబర్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

నూతనంగా సెంట్రల్ లేబర్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎన్.శంకర్ రావు గురువారం సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో సందర్శించారు. ముందుగా జిఎం కార్యాలయంలో జిఎం ఎ.మనోహర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎల్ఈవో ఎన్.శంకర్ రావును జిఎం ఎ.మనోహర్ శాలువాల కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన సివిల్, సెక్యూరిటీ, గెస్టహౌస్ విభాగాల్లో పర్యటించి కాంట్రాక్ట్ ఉద్యోగుల రిజిస్టర్‌తోపాటు ఇతర రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో డిజిఎం సివిల్ ధనుంజయ, ఇఇ సివిల్ వినయ్ సాగర్, ప్రతాపగిరి రాజు, జెఇ రాధాక్రిష్ణ తదితరులున్నారు.

# కార్మిక సంక్షేమమే ధ్యేయంగా భారతీయ మజ్దూర్ సంఘ్ ఉంటుంది

**- రాజకీయాలకు సంబంధం లేదు - స్పష్టం చేసిన యాదగిరి సత్తయ్య**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

కేంద్రంలో భాజాపా ప్రభుత్వం కాదు ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉన్న ఉద్యోగి హిత్ ! పరిశ్రమ హిత్ !! రాష్ట్ర హిత్ !!! అనే ప్రధాన సిద్ధాంతంతో పని చేస్తుందని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య స్పష్టం చేశారు. పరిశ్రమ, కార్మికులతోపాటు దేశ రక్షణ, సంరక్షణ కూడా భారతీయులందరి సమష్టి బాధ్యతని ఆయన ఉద్ఘాటించారు. చాలా మంది కార్మికులతోపాటు ప్రజలలో కూడా బిఎంఎస్ అనగానే బిజెపి పార్టీకి అనుబంధంగా ఊహించుకుంటారు. సింగరేణి సంస్థలో ప్రైవేటీకరణ అనేది గడిచిన ఇరవై, ముప్పై సంవత్సరాల కాలంగా వివిధ పద్ధతులలలో అమలు జరుగుతుందని అన్నారు. సింగరేణి సంస్థలో యాంత్రికంగా ఎంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటున్నారో అంతకు పదంతలు ప్రైవేట్ పెరుగుతూ వస్తుందని ఆయన తెలిపారు. అలాగే ఓపెన్ కాస్టు గనులు ఎంత విస్తరిస్తే అంతకు అంత ప్రైవేట్ కార్మికుల సంఖ్య పెరిగిపోయింది. ఒక్క మాటలో చెప్పా లంటే సింగ రేణిలో ప్రైవేట్, కాంట్రాక్టు కార్మి కుల సంఖ్య హను మంతుడి తోకలా అంతులని విధంగా పెరిగి పోయిం దని అన్నారు.



ఈ రోజు సింగరేణిలో ఒకప్పుడు ఒక లక్ష పదహారు వేల రెండు వందల మంది కార్మికులు ఉన్న సంఖ్య ప్రస్తుతం 42వేలకు దిగింది. భూగర్భ గనుల సంఖ్య కూడా 56 గనుల నుంచి కేవలం 24కు చేరాయని అదే ఓపెన్ కాస్ట్ భూ ఉపరితల గనుల సంఖ్య నాలుగు అయిదు నుంచి 25 ఓపెన్ కాస్ట్ గనుల సంఖ్య పెరిగింది. ఈ గనులతోనే కాంట్రాక్టు కార్మికుల సంఖ్య కూడా అమితంగా పెరిగిందని, ఇక తెలంగాణ రాష్ట్రం వచ్చిన నాటి నుంచి సింగరేణి తిరోగమనంలో ఎదుగుతుందని అన్నారు. 2014వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం వచ్చాక మన ఉద్యోగాలు కాదు పెరిగిందని, కాంట్రాక్టు కార్మికుల సంఖ్య పెరిగిందని అన్నారు. టిఆర్ఎస్ హయాంలో సింగరేణిలో ఓపెన్ కాస్ట్ గనులు, కాంట్రాక్టు కార్మి కులు పెరిగారని యాదగిరి సత్తయ్య ఆరోపించారు. తెలంగాణ హయాంలో ఏనాడు లేని విధంగా రాజ కీయ జోక్యం పెరిగిందని అన్నారు. పెరిగిన రాజకీయ జోక్యం కార్మికుల శక్తిని తగ్గి స్తుందని అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరగడం లేదు. కార్మికుల హక్కులు కూడా హరిస్తున్నారు. కార్మికుల స్వేచ్ఛను కాలరాస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక సింగరేణి సంస్థలో అవినీతి విపరీతంగా పెరిగింది. ఇదంతా పరిశ్రమను, దేశానికి, కార్మికులకు సరైన విధానం కాదు. ఈ అసహనమైన అవినీతి విధానాలు రాబోయే తరాలకు కూడా అనారోగ్యకరమైన పరిస్థితులు ఏర్పడుతాయని అన్నారు. అన్ని సక్యంగా ఉంటాయని, కార్మికుల హక్కుల సాధన, శ్రమకు తగ్గ ఫలితం ఇలా అన్ని రకాల సంక్షేమాన్ని భారతీయ మజ్దూర్ సంఘ్ కోరుతుందని అన్నారు.

## మల్లాపూర్ పిహెచ్‌సి ఆవరణలో వాల్ పెయింటింగ్స్

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*



మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో గురువారం ఆసుపత్రి, ప్రహారీ గోడలపై ప్రభుత్వం వైద య, ఆరోగ్య శాఖ ద్వారా అందిస్తున్న పథకాలు ప్రజలకు ఆర్థమయ్యే విధంగా వాల్ పెయింటింగ్ వేయించారు. పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డా.రాకేష్ పెయింటింగ్స్‌ని పరిశీలించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మల్లాపూర్ పిహెచ్‌సి గోడలపై కెసిఆర్ కిట్, అమ్మ ఒడి, జనని శిశు సురక్ష కార్యక్రమం, 102, 108, 104, హెచ్ఐవి గుర్తింపుకు సంబంధించిన సమగ్ర సమాచారం, జనని సురక్ష యోజన వంటి ఆంశాలపై ప్రజలకు సులువుగా అర్థమయ్యేటట్లు వాల్ పెయింటింగ్స్ దర్శనమిస్తాయన్నారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీనివాస్, ఇందిరా, లాబ్ టెక్నిషియన్ ఉమాదేవి, స్టాఫ్ నర్సు సుమ, ఎఎన్ఎం అంజలి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఒలంపియాడ్ ఆంగ్ల పరీక్షలో పారమిత విద్యార్థుల ప్రతిభ

*కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:*



అంతర్జాతీయ ఒలంపియాడ్ ఆంగ్ల పరీక్షలో కరీంనగర్ పారమిత పాఠశాల విద్యార్థులు 10వ,29వ స్థానాలను కైవసం చేసుకున్నట్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆనంద్ కమలాకర్ ఒక ప్రకటనలో గురువారం తెలిపారు.ఎస్ఓఎఫ్ ఒలింపియాడ్ ఆద్వర్యంలో నిర్వహించిన పోటీల్లో పాల్గొన్న పారమిత విద్యార్థులు ఫుర్కాన్ షకీబ్ 10వ స్థానాన్ని,సఫాన్ మహమ్మద్ 29వ స్థానాన్ని సాధించి,తరువాత జరిగే పరీక్షలకు అర్హత సాధించినట్లు పేర్కొన్నారు.అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను,పాఠశాల అధినేత డాక్టర్ ప్రసాద్ రావు,డైరెక్టర్లు ప్రసూన,అనుకర్ రావు,వినోద్ రావు,హన్మంతరావు,ప్రశాంత్,తిరుపతి రావు,చంద్రసేనలు అభినందించారు.


# పట్టణ పరిశుభ్రత ప్రథమ లక్ష్యంగా పనిచేయాలి

**తడిచెత్త,పొడిచెత్త వేరు చేసి సేకరించాలి**

**జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్**

*జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :*

పట్టణ పరిశుభ్రత ప్రథమ లక్ష్యంగా పనిచేయాలని జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్ పేర్కొన్నారు.మున్సిపల్ సమావేశ మందిరంలో గురువారం మున్సిపల్ అన్ని విభాగాల అధికారులు,సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్.చైర్‌పర్సన్ మాట్లాడుతూ సిబ్బంది అందరూ కలిసి పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని దిశ నిర్దేశం చేశారు.అభివృద్ధి పనులు,ట్రీ పార్కులు వెనువెంటనే పూర్తి చేయాలని,వార్డులలో హరితహారం మొక్కలను పర్యవేక్షించాలని,ట్రీ పార్కుల ఏర్పాటుకు వార్డుల



యందు అనువైన స్థలాలను గుర్తించాలని తెలిపారు.వార్డుల్లో తడి,పొడి చెత్త వేరుగా సేకరించాలని రిసోర్స్ పర్సన్స్ ద్వారా అవగాహన కల్పిస్తూ 100 శాతం సేగ్రిగేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు.వార్డుల్లో పారిశుద్ధ్య నిర్వహణ వార్డు ప్రజలకు అవగాహన కల్పిస్తూ,మెరుగుపరచాలని,వార్డు సమస్యలను అధికా రుల దృష్టికి తీసుకువచ్చి వెను వెంటనే వసూలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలని, ముఖ్యంగా అత్యవసర సేవలు అయిన పారిశుద్ధ్యం ఇంటి ఇంటి చెత్త సేకరణ,నీటి సరఫరా,విధి దీపముల నిర్వహణలో ఎలాంటి అంతర యములు లేకుండా ముందస్తు ప్రణా ళికతో చేపట్టు టకు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయా లని పనిచేయని కాంట్రాక్టర్లకు నోటిసులు జారీ చేయాలని ఆదేశించారు.ఇట్టి సమా వేశంలో మున్సిపల్ కమిషనర్ డా.నరేష్, డిఈ రాజేశ్వర్,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



## లబ్ధిదారుల ఎంపికలో పైరవిలకు తావు లేదు

**- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

*చొప్పదండి ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డబుల్ బెడ్‌రూమ్‌ల లబ్ధిదారుల ఎంపికలో పైరవిలకుతావు లేదని చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండగ్రామంలో డబుల్‌బెడ్‌రూమ్‌ల లబ్ధిదారులను లాటరి పద్దతిన ఎంపిక చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్‌లను అందించాలనే లక్ష్యంతోనే డబుల్‌బెడ్‌రూమ్‌లను అందిస్తుందని అన్నారు. లబ్ధిదారులు ఎవరి మాటలు నమ్మి మోసపోవద్దని ఈ ఎంపికలో పైరవిలకు ఎలాంటి తావు లేదని అన్నారు. ఎంపికైన లబ్ధిదారులకు తొందరలోనే గృహ ప్రవేశం ఏర్పాటు చేయాలని అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిలుకరవీందర్, జడ్పీటీసీమాచర్ల సౌజన్యవినయ్‌కుమార్, సర్పంచ్ దామెర విద్యాసాగర్ రెడ్డి, చొప్పదండి మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, టిఆర్ఎస్‌పార్టీ మండలశాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, గోవులకొండ శ్రీనివాస్, మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, మండల తహసీల్దార్ అంబటి రజిత, ఆర్ఐ అరుణ్‌కుమార్, వెల్మ నాగిరెడ్డి, పలువురు ప్రజా ప్రతినిదులు పాల్గోన్నారు.

## యాజమాన్య పద్ధతిపై రైతులకు అవగాహన

*చొప్పదండి ప్రభాతవార్త:*



యాజమాన్య పద్దతిపై పలువురు రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈమేరకు మండల పరిధిలోని ఆర్నకొండ రైతు వేదికలో నిర్వహించిన అవగాహన సదస్సులో కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట వేణుగోపాల్, ఉద్యానవన శాఖ అధికారి రోహిత్, మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ పాల్గోని రైతులకు కూరగాయల పంట సాగు మామిడి ఆయిల్‌ఫామ్ సాగుల పద్దతిపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయశాఖ ఎఇఒ రాజశేఖర్ పలువురు రైతులు పాల్గోన్నారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్,మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటానికి పాలాభిషేకం

*వెల్గటూర్,ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతుబంధు పథకంలో భాగంగా బుధవారం 10వ విడత బంధు పైసలు ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలో జమచేసిన సందర్భంగా జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద వ్యవసాయ మార్కెట్ కమిటీ అద్యక్షుడు పత్తిపాక వెంకటేష్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేశారు.ఎంపిపి కునమల్ల లక్ష్మి,గోళి రత్నాకర్,పార్టీ అధ్యక్షుడు చల్లూరి రామచంద్రం గౌడ్,ప్రధాన కార్యదర్శి జూపాక శ్రీనివాస్,రంగు తిరుపతి, గుండా జగదీశ్వర్,శివరాజం,బందెల నర్సయ్య,కొప్పుల రవి,సుదా కర్‌రావు, మెరుగు అశోక్,కొప్పుల సాగర్,ముగాల సత్యం,బి.రామస్వామి, పి.రవి, కునమల్ల లింగయ్య,గాలిపెల్లి మహేష్,దర్మజి సతీష్,బిడారి తిరుపతి, సత్తయ్య, నాగుల రమేష్,కుస మధు,ఉపారపు సతీష్,కండ్లె శేఖర్, తిరుమల చారి,జానీ,కొప్పుల సురేష్,రామిల్ల బాపు,కొర్రీ ఎల్లయ్య,బచ్చుల కుమార్ పాల్గొన్నారు.

# రామగుండంలో రాజకీయ అలజడి

**- రంగంలోకి దిగిన అధికార పార్టీ**
**- దాడులు ప్రారంభించిన కాంగ్రెస్, భాజాపా**

గోదావరిఖని, ప్రభాతవార్త.





రామగుండంలో రాజకీయ అలజడి మొదలైంది. రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు వస్తాయన్న ఆలోచనతో ఈ రాజకీయ నాయకుల సందడి మొదలైందని రాజకీయ వర్గాలు భావిస్తున్నారు. రాజకీయ ప్రకంపనలు సృష్టించే విధంగా రాజకీయ నాయకుల మాటలు తేలుతున్నాయి. గత మూడు రోజుల క్రితం అధికార పార్టీకి చెందిన టిఆర్ఎస్-బిఆర్ఎస్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సింగరేణి పోరు దీక్ష నిర్వ హించారు. ఆ దీక్ష శిబిరంలో పాల్గొన్న టిఆర్ఎస్-బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యేతోపాటు నాయకు లందరూ సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణ కేంద్ర ప్రభుత్వం చేస్తుందని, సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం పోరు బాటలో భాగంగానే టిఆర్ఎస్ పార్టీ దీక్ష నిర్వహిస్తుందని, ఈ దీక్షకు కార్మికులు అన్ని రకాల నాయకులు పార్టీలకు అతీతంగా సంపూర్ణ మద్ధతు ప్రకటించాలని కోరారు. మరో అడుగు ముందుకు వేసి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని, అందులో భాగంగా ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేట్ పరం చేస్తుందని, దేశంలోని బంగారు లాంటి పరిశ్రమలు అదాని, అంబాని లాంటి వారికి దోచి పెడుతుందని ఆరోపణలు కూడా చేశారు. ఈ మాటలకు ప్రధాన ప్రతిపక్ష రాజకీయ పార్టీలు కాంగ్రెస్, భాజాపా నాయకులు ప్రతి దాడికి దిగారు. పోరు దీక్షకు సవాలుగా కాంగ్రెస్, భాజాపా పార్టీలు తమదైన శైలిలో సమాధానం ఇచ్చారు. ఎమ్మెల్యే పోరు దీక్ష పేరుతో ప్రజలను మరోసారి మోసం చేస్తున్నారని, రాజకీయంగా విమర్శలు చేశారు. ప్రజలను మభ్య పెట్టేందుకు చేస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెరపైకి తెచ్చిన కొత్త డ్రామా అని మరో విమర్శలు కూడా చేశారు. ఇక కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, శాప్ మాజీ చైర్మన్, రామగుండం నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్ రేసులో ఉన్న రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ సంస్థ ప్రైవేటీకరణ చేసే విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు నాలుకల ధోరణితో వ్యవహరిస్తున్నాయని అన్నారు. 2015వ సంవత్సరంలో పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం పెట్టిన బిల్లు మద్ధతుగా చప్పట్లు కొట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఎలా సింగరేణి సంస్థ ప్రైవేటీకరణపై పోరు దీక్ష చేస్తుందని ఆయన ఈ దీక్షను ఎద్దేవ చేశారు. సింగరేణి సంస్థ మాత్రమే కాదు దేశ వ్యాప్తంగా ఉన్న భూఖనిజ సంపద పూర్తి స్థాయిలో కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉండటంతోపాటు ఆ సంపద ఎప్పుడైనా ఎవరికైనా బహిరంగ టెండర్ పెట్టుకునే ఎంఎండిఆర్ చట్టాన్ని ఆమోదించి ఇప్పుడు ఎలా వ్యతిరేకంగా పోరాటం చేస్తారని, ఇదంతా ఎమ్మెల్యేకు అవగాహన లేదా అని కూడా ఆయనపై సెటైర్లు వేస్తున్నారు. ఎమ్మెల్యే నిజస్వరూపాన్ని రామగుండం ప్రజలందరూ చూశారని, ఎమ్మెల్యే గ్రహించాలని కౌశిక హరి సూచించారు. ఏది ఏమైనా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేపట్టిన పోరు దీక్ష వల్ల ప్రజలకు అన్ని వాస్తవాలు ప్రజలు తెలుసుకున్నారని అన్నారు. పార్లమెంట్‌లో ఒకసారి చట్టం చేసిన తరువాత వీల్లు టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీ పేరు మార్పులు చేసినట్లు చట్టాలు మారవనే విషయం తెలుసుకో వాలంటున్నారు. ఎమ్మెల్యే చేసిన పోరు దీక్షతోపాటు ఆయన అనేక అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అనామకులను జైలుకు పంపించి తతంగం చూస్తున్న ఎమ్మెల్యే చీకటి దందాలు, అక్రమ వ్యాపారాలు అన్ని బట్ట బయలు చేస్తామన ఆ ముగ్గురు నాయకులు బహిరంగంగా ప్రక టించారు. ఏది ఏమైనా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేపట్టిన సింగరేణి సంస్థ ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా చేసిన పోరు దీక్ష వల్ల ఏమి కలిసి వచ్చిందో కానీ ప్రత్యర్థులు మాత్రం విషం గక్కుతూ నమ్మ లేని విధంగా నిజాలు బయట పడ్తున్నారు.





## రూ. 10లక్షలతో ఉడాయించిన రిసోర్స్ పర్సన్ (మెప్మా ఆర్పీ) స్వర్ణలత

**మహిళ సంఘం సభ్యుల ఆందోళన**

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ నుండి మహిళ సంఘాలకు అందించే వ్యక్తిగత లోన్ డబ్బులు రూ. 10లక్షలతో ఓ ఆర్పీ ఉడాయించిన ఘటన కోరుట్ల మున్సిపాల్‌లో జరిగింది. బాధితులు, మెప్మా టీఎంసీ జలేందర్ వివరాల ప్రకారం పట్టణంలోని బెండపలి ్ల ప్రాంతానికి చెందిన 10మంది మహిళలు "మదీనా మహిళా సంఘం" పేర గత కొన్ని సంవత్సరాల క్రితం మహిళా సమాఖ్య ఏర్పాటు చేసుకున్నారు. ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులకు ఆర్థికంగా తోర్పాటునందించేందుకు జీరో వడ్డీతో రుణాలు మంజూరీ చేస్తుంటారు. ఈ నేపథ్యంలో స్థానిక హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో బ్యాంకు లింకేజీ మెప్మా నుండి మదీనా మహిళా సంఘాల సభ్యులకు రూ. 10లక్షల లోన్ మంజూరీ అయ్యింది. అట్టీ డబ్బులను దక్కించుకునే ప్రయత్నంలో ఆర్పీ స్వర్ణలత ఇద్దరు ముస్లీం మహిళలను బ్యాంక్‌కు తీసుకెళ్లి అధ్యక్షురాలు, కార్యదర్శి అంటూ ఫోర్జరీ సంతకాలతో లోన్ డ్రా చేసేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. బ్యాంక్ అధికారులు సంతకాల్లో తేడా కనిపించడంతో అనుమానం రావడంతో మహిళా సభ్యులను తీసుకురావాలని సూచించారు. బ్యాంక్‌లో డబ్బులు జమ అయ్యాయని మహిళా సంఘ సభ్యురాళ్లకు నమ్మించి బ్యాంక్ వద్దకు తీసుకెళ్లి, సభ్యులందరితో సంతకాలు తీసుకున్నారు. సాయంత్రం వరకు బ్యాంక్‌లో డబ్బులు ఇవ్వరని చెక్కును డ్రా చేసి ఇంటి వద్దకు వచ్చి డబ్బులు ఇస్తానని మహళా సంఘ సభ్యురాళ్లను చెప్పడంతో మహిళ సంఘ సభ్యులు ఇంటికి వెళ్లిపోయారు. అదే రోజు రూ. 10లక్షలు డబ్బులను డ్రా చేసుకోగా, అట్టి డబ్బుల కోసం సంఘ సభ్యులు ఆర్పీకి ఫోన్ చేసి డబ్బుల విషయం అడుగగా, డబ్బులు ఇంకా రాలేవని వచ్చాక ఇస్తానని తెలిపింది. మళ్లీ సాయంత్రం ఫోన్ చేయగా స్విచ్‌ఆఫ్ రాగా ఇంటికి వెళ్లి ఆరా తీశారు. ఇంట్లో లేకపోవడంతో తాము మోసపోయామని లబోదిబో మంటూ గురువారం పోలీసులను ఆశ్రయించారు. ఈ విషయమై కమీషనర్ ఎండి. అయాజ్‌ను వివరణ అడుగగా రూ. 10లక్షలతో ఆర్పీ స్వర్ణలత ఉడాయించిందని, మెప్మా టీఎంసీ, మహిళా సంఘ సభ్యులతో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయించగా, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున న్నట్లు వివరించారు.



## ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు వినతి పత్రం అందజేసిన మండల సాధన కమిటి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, బిఆర్ఎస్ రాష్టీట నాయకులు డా.కల్వకుంట్ల సంజయ్‌లను వారి నివాసంలో మండలంలోని జగ్గాసాగర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ మండల సాధన కమిటి సభ్యులు గురువారం మార్యదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో జగ్గాసాగర్ గ్రామంలో సభ నిర్వహించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన తర్వాత జగ్గాసాగర్ గ్రామాన్ని మరోమారు సందర్శిస్తానని సిఎం కెసిఆర్ ఇచ్చి వాగ్దానాన్ని గుర్తుకు చేస్తూ జగ్గాసాగర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని, సిఎం కెసిఆర్ గ్రామాన్ని సందర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సాధన కమిటి సభ్యులు ముద్దం బాలరాజు, మార్శెట్టి రామాంజనేయులు, కొమ్ములపెల్లి గణేష్, జవిడి చిన్నారెడ్డి, లోలం భోజన్న, నేరేళ్ళ రఘుపతి, డాకూరి వెంకటేష్, బద్దం రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలలోగా సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి కావాలి

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలో అభివృద్ధిలో భాగంగా చెపట్టిన సెంట్రల్ లైటింగ్ పనులు మూడు నెలలోగా పూర్తి చేయాలని చొప్పదండి మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్‌ను ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కోరారు. పనులను శరవేగంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మార్చి వరకు పనులను పూర్తి స్థాయిలో పూర్తి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ సమాదనమిస్తు ప్రతిరోజు పనులను పర్యవేక్షిస్తున్నామని సకాంలో పూర్తి చేస్తామని అన్నారు.

## పూలే ఉత్సవాల ముగింపు సభను విజయంతం చేయాలి-శెంకేషి

రామగిరి, డిసెంబర్29, ప్రభాతవార్త



చదువుతల్లి సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాల ముగింపు సభను వియవంతం చేయాలని శెంకేషి రవీందర్ గురువారం అన్నారు. అదే విధంగా దానికి సంబంధించిన ముగింపు సభ పోస్టర్‌ను మండలంలోని సెంటీనరీకాలనీలో బిఆర్ఎస్ అధ్యక్షులు శెంకేషి రవీందర్ ఏఎంసీ చైర్మెన్ పూదరి సత్యనారాయణగౌడ్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 8న సావిత్రిబాయి 192వ జయంతి పురస్కరించుకొని బహుజన నాయకుడు పుట్ట మధుకర్ ఆధ్వర్యంలో నెల రోజులుగా హహిళాచైత్యన సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈక్రమంలో చైత్యన సదస్సు ముగింపులో భాగంగా జనవరి 3న కాటారంలోని బీఎల్ఎన్ గార్డెన్‌లో ముగింపు సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసభకు అధిక సంఖ్యలో నాయకులు హాజరై విజయంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో టీబీజీకేఎస్ ఆర్జి3 మాజీ ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య, ఎంపిటీసీల మండల అధ్యక్షులు, కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు కాపురబోయిన భాస్కర్, కుమార్ యాదవ్, గొట్టేముక్కల మల్లేష్, అశోక్, సదానందం, శేఖర్, సమ్మయ్య, రాజయ్య, తదితరులున్నారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

కోరుట్ల, ప్రభాతవార్త




అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం కట్టించి ఇవ్వాలని, వృద్ధులకు, వికలాంగులకు, వితంతులకు ఆసరా పెన్షన్‌లు ఇవ్వాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక సి.ప్రభాకర్ భవన్ నుండి ఆర్డీఓ కార్యాలయం, తహాశీల్దార్ కార్యాలయం వదరకు ర్యాలీ నిర్వహించి, తహాశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నేత, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు, పట్టణ కార్యదర్శి ఎన్నం రాధ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించకపోవడంతో నిర క్ష్యం వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అందె రామయ్య, సాంబారి మహేష్, పోశెట్టి, రాంబాబు చాంద్‌పాషా, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

కథలాపూర్, ప్రభాతవార్త

మండలంలోని సిరికొండ గ్రామానికి చెంది ఎండి.అమీరొద్దీన్, దూలూర్ గ్రామానికి చెందిన కారోబార్ వంగరి లింగేశ్వర్, దుంపేట్ గ్రామానికి చెందిన తోట మహేష్‌లు ఇటీవల పలు కారణాలతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్, బీఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపీటీసీ జలేందర్, రమేష్, నాయకులు ఎండి.రఫీక్, గంగాధర్, శంకర్, దశగౌడ్, ముజీబ్, రాజు, బాబా, శ్రీను, హరీష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా రుద్రంగి మండల సర్వసభ్య సమావేశం

**రుద్రంగి, ప్రభాతవార్త:** రుద్రంగి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ గంగం స్వరూప మహేష్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా ముగిసింది. అన్నిశాఖల అధికారులు తమ మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాల నివేదికను ఎంపీపీకి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్వరూప మహేష్ మాట్లాడుతూ మండల కేంద్రంలో డబుల్ రోడ్డు పనులు ప్రారంభం అవుతాయని, అలాగే మిగిలి ఉన్న అభివృద్ధి పనులు కూడా పూర్తవుతాయని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ మండలాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం నూతనంగా సెస్ డైరెక్టర్, మార్కెట్ కమిటీ చైర్మన్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, ప్యాక్స్ చైర్మన్ జలగం కిషన్‌రావు, ఎంపిడిఓ మాలోతు శంకర్, తహసీల్దార్ భాస్కర్, అన్నిశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణంలోని పాత మార్కెట్ యార్డులో 2 ఎకరాల్లో నాలుగు కోట్ల 30 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ మొదటి స్లాబ్ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి మున్సిపాలిటీలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఉండాలనే ఉద్దేశ్యంతో అధునాతనమైన ఇంటిగ్రేటెడ్ మార్కెట్లను నిర్మిస్తున్నారని, వేములవాడలో ఎమ్మెల్యే రమేష్‌బాబు సహకారంతో పాత మార్కెట్ యార్డులో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ మొదటి స్లాబు పనులను పరిశీలించినట్లు తెలిపారు. పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించినట్లు తెలిపారు. ఈ మార్కెట్ పూర్తయితే వర్తక వ్యాపారులకు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. వారివెంట ఏఈ నరసింహస్వామి ఉన్నారు.

# మహిళ హత్యపై డీఎస్పీ విచారణ

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో గొల్లపల్లి లింగవ్వ అనే మహిళ గత ఐదు రోజుల క్రితం దారుణ హత్యకు గురికాగా ఈ సంఘటనపై వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి గురువారం విచారణ చేపట్టారు. లింగవ్వ భూ వివాదంతో హత్యకు గురైనట్లు గ్రామంలో ఆరోపణలు వినిపించగా పోలీసులు డాగ్ స్క్వాడ్‌తో విచారణ చేపట్టారు. హత్య ఆరోపణలు ఎదుర్కొంటున్న కొంతమందిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ నిర్వహిస్తున్నారు. హత్య ప్రదేశంలోకి డీఎస్పీ నాగేంద్రచారి స్వయంగా వెళ్లి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. ఈ విచారణ కార్యక్రమంలో వేములవాడ పట్టణ సీఐ వెంకటేష్, చందుర్తి సిఐ కిరణ్ కుమార్, ఎస్ఐ రమేష్ ఉన్నారు.



# రాజన్నను దర్శించుకున్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని సిరిసిల్ల జిల్లా నూతన సెస్ చైర్మన్ చిక్కాల రామారావు గురువారం దర్శించుకున్నారు. స్వామివారికి కోడెమొక్కు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించగా ఆలయ ఎలక్ట్రికల్ డిఈ ద్వారక శేఖర్ లడ్డూ ప్రసాదం అందజేసి స్వామివారి చిత్రపటం అందించారు. వారివెంట మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, వేములవాడ సెస్ డైరెక్టర్ నామాల ఉమ లక్ష్మీరాజం, ఆలయ పర్యవేక్షకులు తిరుపతి రావు, సెస్ ఏఈ ఉన్నారు.

# సెస్ డైరెక్టర్ శ్రీనివాసరావుకు సన్మానం

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి సెస్ డైరెక్టర్‌గా ఇటీవల ఎన్నికైన పొన్నాల శ్రీనివాసరావు మల్యాల గ్రామంలో గురువారం నాయకులు సన్మానించారు. సర్పంచ్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలో విదునయత్ సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గౌతమి, నాయకులు దొంగరి భూమయ్య, ఈర్లపల్లి రాజు, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.



# సెస్ చైర్మన్ చిక్కాల రామారావుకు అభినందనల వెల్లువ



**తంగళపల్లి, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ అండదండలతో రాబోయే రోజుల్లో విద్యుత్ సంస్థ నుండి పూర్తిస్థాయిలో సేవలు అందిస్తామని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు. ఈ మేరకు సెస్ చైర్మన్‌గా ఎన్నికైన చిక్కాల రామారావుకు అభినందనలు వెల్లువెత్తాయి. పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, నేతలు తరలివచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 15 మంది సెస్ డైరెక్టర్లను గెలిపించిన సెస్ వినియోగదారులకు, రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన పాలకవర్గంతో సెస్‌ను లాభాలబాట పట్టిస్తామని అన్నారు. గ్రామాల్లో విద్యుత్‌పరంగా ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తామని అన్నారు. ప్రజాక్షేత్రంలో మరోసారి బిఆర్ఎస్ పార్టీని ఆదరించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# ఎస్పీని కలిసిన సెస్ చైర్మన్ చిక్కాల



**తంగళపల్లి, ప్రభాతవార్త :** సెస్ చైర్మన్‌గా ఎన్నికైన చిక్కాల రామారావు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్దేను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్దే సెస్ చైర్మన్‌గా ఎన్నికైన చిక్కాల రామారావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈయన వెంట ఉపసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దూరు తిరుపతి, సాయిరావ్ తదితరులు ఉన్నారు.

# ఎస్పీని కలిసిన రాజన్న ఆలయ ఈవో కృష్ణప్రసాద్



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానం ఈవో కృష్ణప్రసాద్ జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్దేను గురువారం కలిశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి రాజన్న శేషవస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదంతో పాటు ఆలయ నూతన సంవత్సర క్యాలెండర్‌ను అందజేశారు. అలాగే రాజన్న ఆలయంలో నిర్వహించే మహాశివ రాత్రి జాతర 2023 సమన్వయ సమావేశానికి హాజరు కావాలని కోరారు.

# నేడు మానాలలో పౌరహక్కుల దినోత్సవం

**రుద్రంగి, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రుద్రంగి మండలం మానాల గ్రామంలో శుక్రవారం నాడు పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు మండల తహసీల్దార్ భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా మండల స్థాయి టిఎల్ఎం మేళా

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎఫ్ఎల్ఎన్ లో భాగంగా రెండు రోజులు నిర్వహించనున్న మండల స్థాయి టిఎల్ఎం మేళాను ఎంపిపి కునారపు రేణుకాదేవి మాట్లాడుతూ... విద్యారంగ సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. జడ్పిటిసి గంట రాములు మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నో మౌళిక వసతుల సమస్యలున్నా ఉపాధ్యాయులు ప్రతి రోజు నూతనోత్సాహంతో విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఓదెల మండల ఉపాధ్యాయులు ముందున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె. రమేష్, ఎంపిడివో జి. సత్తయ్య, ఎంఈవో రాజయ్య, ఎమ్ఎన్ఓ నరేంద్ర చారి, సిఎన్ఓ లు మిడిదొడ్డి సమ్మయ్య, శోభారాణి, ప్రధానోపాధ్యాయురాలు సత్యనారాయణ, ఎస్ఎంస్ చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, ఆర్పిలు, మండలంలోని ఉపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.


## అనధికారికంగా ట్రాన్స్‌ఫార్మర్‌ల ఫ్యూస్‌లు మార్చవద్దు

మల్యాల, ప్రభాత వార్త:

విద్యుత్ ప్రమాదాల నివారణకై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని జగిత్యాల జిల్లా విద్యుత్ సూపరింటెంట్ ఇంజనీర్ జి. సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. అనధికారికంగా ఎవరు కూడా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల ఫ్యూస్‌లను మార్చవద్దని, పొదుపుగా విద్యుత్ వాడకంతో పాటుగా, విద్యుత్ ప్రమాదాల నివారణకై ప్రతి ఒక్కరు ఎన్‌పిడిసిఎల్‌తో సహకరించాలని ఆయన కోరారు. రైతులు తప్పనిసరిగా ఐఎస్ఐ మార్కు కలిగిన విద్యుత్ పరికరాలు మోటార్లు ఉపయోగించాలని, విద్యుత్ మోటార్లకు ఇనుప పైపులకు, స్టార్టర్ల డబ్బాలకు రెండు ప్రదేశాలకు ఎర్తింగ్ చేసి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల వద్ద ఎటువంటి సమస్యలు ఉన్న సంబంధిత విద్యుత్ సిబ్బందికి సమాచారం అందిస్తే తక్షణమే వారు స్పందించేలా ఆదేశాలు జారీ చేశామని ఎస్ఈ సత్యనారాయణ తెలిపారు. రైతులు, ప్రజలు విద్యుత్ ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు వహించి సంస్థ చేపడుతున్న కార్యక్రమాలతో పాటు వినియోగదారులు విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించి సంస్థ అభివృద్ధికి సహకరించాలన్ని జిల్లా విద్యుత్ సూపరింటెంట్ ఇంజనీర్ జి. సత్యనారాయణ కోరారు.

## మహిళ వైద్య చికిత్సకు ఇండియా గల్ఫ్ సేవా సమితి సభ్యుల సహాయం

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రంలోని బిసి కాలనీకి చెందిన మీనాక్షి అనే మహిళకు రెండు కిడ్నీలు చెడిపోయి తీవ్ర అనారోగ్యం బారిన పడగా వైద్య చికిత్సకు 18 లక్షలు ఖర్చవుతుందని సోషల్ మీడియా ద్వారా వేడుకోగా, స్పందించిన ఇండియా గల్ఫ్ సేవా సమితి (మస్కట్) మహిళ వైద్య చికిత్సకు తమ వంతు 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపించారు. సమితి సభ్యులు రాయన సంతోష్, నీలం రాజశేఖర్, రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో పరమేశ్వర్, ఎల్లారెడ్డి ఈశ్వర్, నవీన్, దేవేందర్, గణేష్, శేఖర్, శంకర్, శేఖర్, రాకేష్‌లు కలిసి మల్యాల స్నేహితులకు చేరవేశారు. ఈ మేరకు గురువారం అయ్యప్ప ఆలయంలో దీక్షపరులు మిట్టపల్లి లక్షణాలను గురుస్వామి చేతుల మీదుగా మహిళ కుటుంబ సభ్యులకు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండేటి మోహన్, బొల్లారం నరేష్, గాంధీ, శెట్టి, రాహుల్, గాండ్ల వేణు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను చీకట్లోకి నెట్టేందుకు మోడీ సర్కారు కుట్రలు

### - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ - బొగ్గు గనుల వేలం ఆపేంత వరకు పోరు ఆగదు

గోదావరిఖని, ప్రభాతవార్త.



కక్షపూరితంగా వ్యవహరిస్తూ సింగరేణికి సంబంధించిన బొగ్గు బ్లాక్‌లను వేలం వేస్తూ తెలంగాణను చీకట్లోకి నెట్టేందుకు మోడీ సర్కారు కుట్రలు చేస్తుందని బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, సింగరేణి బొగ్గు బ్లాక్‌ల వేలాన్ని నిరసిస్తూ గురువారం ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5 నుంచి రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బాయి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అనాలోచిత విధానాలతో సింగరేణి ఉనికికి కోలో ్రయే ప్రమాదం ఉందని, రాబోయే కాలంలో ప్రాంతమంతా బొందలగడ్డగా మారే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి ఉనికిని కాపాడుకోవడం కోసం, కార్మిక సంక్షేమం కోసం, ఈ నెల 26వ తేదీన చేపట్టిన పోరు దీక్షకు అన్ని వర్గాల మద్దతుతో విజయవంతం కావడంతో ప్రతిపక్ష పార్టీ నాయకులు అనాలోచితంగా ఆరోపణ చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం చేపట్టిన సకల జనుల సమ్మె మాదిరిగా బొగ్గు గనుల వేలం పాట ప్రక్రియ నిలిపివేసే విధంగా కార్మికులు ఐక్యతతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సింగరేణి పరిరక్షణ కోసమే తాను మొన్న పోరు దీక్ష, ఇప్పుడు బాయి బాట కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కేంద్రం సింగరేణి బొగ్గు బ్లాక్‌లను ప్రైవేటీకరించడం మానుకోవాలని, లేకపోతే రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణ పాఠం చెబతారని హెచ్చరించారు. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎంఎంటిఆర్ 15 యాక్ట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బొగ్గు గనుల వేలం ఆపేంత వరకు పోరు ఆగదు అన్నారు. ఈ సమావేశంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, జడ్పిటిసి ఆముల నారాయణ, టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, కార్పొరేటర్లు, టిఆర్ఎస్, టిబిజికెఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న సేవలో పెద్దపల్లి డిసిపి రూపేష్

మల్యాల, ప్రభాత వార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారి ఆలయంలో పెద్దపల్లి జిల్లా డిసిపి చెన్నూరి రూపేష్ కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు స్వాగతం పలికి ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో మల్యాల సిఐ రమణమూర్తి, మల్యాల ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## డ్రమ్ సీడర్ తో వరి సాగుపై రైతులకు అవగాహన

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం తక్కలపల్లి గ్రామంలో డ్రమ్ సీడర్‌తో సాగుపై



రైతులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ మాట్లాడుతూ.... ఈ విధానం వల్ల కూలీల ఖర్చు తగ్గడమే కాకుండా విత్తన మోతాదు తక్కువతో పాటు అధిక లాభాలు పొందవచ్చునని నాటు వేసిన పొలం కన్నా వారం రోజుల ముందే కోతకు వస్తుందని వివరించారు. అంతేకాకుండా కలుపు నియంత్రణ సరిగ్గా ఉంటేనే అధిపతి పొందవచ్చునని డ్రమ్ సీడర్ పై రైతులు ఆసక్తి చూపాలని కూడా కోరారు. తక్కలపల్లి సింగిల్ విండో చైర్మన్ ముదిగంటి మధుకర్ రెడ్డి, వ్యవసాయ విస్తీర్ణ అధికారి మంజుల, రైతులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం రూ. 62.87 లక్షలు

మల్యాల, ప్రభాత వార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ హుండీ 42 రోజుల ఆదాయాన్ని గురువారం లెక్కించారు. ఈ సందర్భంగా వివిధ హుండీల ద్వారా భక్తులు సమర్పించుకున్న కానుకలతో నగదు రూ. 62 లక్షల 87 వేల 525 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో వెంకటేష్ తెలిపారు. కాగా మిశ్రమ బంగారం 0 - 28 గ్రాములు, వెండి 3 - 50 గ్రాములు, విదేశీ కరెన్సీ 26లు ఆదాయం సమకూరినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో వెంకటేష్, కరీంనగర్ ఏసి చంద్రశేఖర్, ట్రస్ట్ చైర్మన్ మారుతి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సునీల్, సంపత్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ హామీలను వెంటనే అమలు చేయాలని తహశీల్దార్ కు వినతి

మల్యాల, ప్రభాత వార్త:

ప్రజా సమస్యలు పరిష్కరించాలని దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్, రేషన్ కార్డులు, రైతుల రుణమాఫీ, అర్హులైన వారికి సొంత ఇంటి నిర్మాణం కు 5 లక్షల సహాయం వివిధ కేటాగిరిలకు చెందిన పెన్షన్లను అందజేసి ప్రభుత్వ హామీలను నిలబెట్టుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి. ముక్రం, నాయకురాలు కొక్కుల శాంత కోరారు. ఈ మేరకు గురువారం ప్రజా సమస్యల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మల్యాల తహశీల్దార్ సుజాతకు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలను ఆదుకోవడంలో విఫలమైందని, ఇప్పటికైనా హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏనుగందుల కమల, జయశ్రీ, శారద, హలీమా, విజయ, రమ, భాగ్య, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఆర్థిక సాయం

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పద్మశాలి వాడలో నిరుపేద కుటుంబానికి చెందిన గాజుల యామిని అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మృతుని కుటుంబానికి రూ. 10వేల ఆర్థిక సాయం అందించారు. స్థానిక బిఆర్ఎస్ నాయకుడు మొలుగు దిలీప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కి మృతురాలి కుటుంబ ఆర్థిక పరిస్థితి వివరించగా స్పందించిన ఎమ్మెల్సీ దహన సంస్కారాలకు రూ. 10వేలు పంపించారు. బిఆర్ఎస్



నాయకుడు మొలుగు దిలీప్ దగ్గర ఉండి దహన సంస్కారాలు పూర్తి చేయించారు.

## బస్టాండ్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని వినతి

జైనథ్, ప్రభాతవార్త:




మండలంలోని బస్టాండ్ సమస్యలకు నిలయంగా మారిందని, అనునిత్యం వేల మంది ప్రయాణించే జైనథ్ బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు కరువయ్యాయని గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రయాణికులకు కనీస సౌకర్యాలు అయినటువంటి తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, రాత్రి వేళలో కరెంట్ సమస్యలను పరిష్కరించాలంటూ గురువారం ఆర్టీసీ డీఎం ఎస్‌కె యూసుఫ్, సేఫ్టీ వార్డెన్‌కి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ బస్టాండ్‌లో ఒక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు పుంద్రు అశోక్‌రెడ్డి, పిడుగు స్వామి యాదవ్, గొడుగుల సత్యనారాయణ, కారం కార్తీక్, మాచర్ల స్వామి, బండి కిష్టన్న, కుంట కిష్టారెడ్డి, పోచన్న పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో కోతుల బెడద

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కోతు బెడద పెరిగింది. కోతుల బెడద గ్రామస్తులకు చెప్పలేని విధంగా మారింది. గురువారం ఉదయం కోతుల దాడిలో ఒక వృద్ధురాలికి స్వల్ప గాయాలుయ్యాయి. మరికొందరిని వెంబడించడం వల్ల కాలు బెనకడం కింద పడిపోవడం ఇలాంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఈకోతుల బెడదను నివారించాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. గతంలో ఒకసారి ఇలాగే జరిగింది. అప్పుడు గ్రామ సర్పంచ్ యాక్షన్ తీసుకొని కొంత బెడదను తగ్గించారు. కానీ మళ్లీ అది ఎక్కువైంది. కోతులు గుంపులుగా మందల మందలుగా పెరిగిపోయాయి. కోతల బెడద నుంచి కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఎస్‌హెచ్‌టీఎస్ ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేయాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:




ఎస్‌హెచ్‌టీఎస్ ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఐసీడీఎస్ పీఓకు సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లు జిల్లాలో అంగన్‌వాడీ ఉద్యోగులు పని భాగం పెరిగి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆన్‌లైన్ రెండు రకాల పనులను ప్రభుత్వం చేయిస్తున్నది పైగా కేంద్రంతో పాటు రాష్ట్రం కూడా కొత్తగా ఎన్‌హెచ్‌టీఎస్ యాప్‌ను పెట్టిందన్నారు. ఒకే సమయంలో రెండు పనులు చేయడం కష్టంగా ఉందన్నారు. అదేవిధంగా 40 సంవత్సరాల నుంచి అంగన్‌వాడీ టీచర్లు పని చేస్తున్న కనీస వేతనం పీఎఫ్, ఇఎస్ఐ ఇన్సూరెన్స్ చేయట్లేదన్నారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

## బాలికల ఆశ్రమ పాఠశాలలో షూలు పంపిణీ

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని లకంపూర్ గ్రామంలోని బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల లోని విద్యార్థులకు గురువారం మండల జడ్పీటీసీ అనిల్ జాదవ్ షూలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అశోక్‌రావు, పీడీ రాధా, ఉపాధ్యాయులు గంగాసింగ్, ఉత్తమ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో (హైదరాబాద్) రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సమక్షంలో ఆదిలాబాద్ అసెంబ్లీ కమిటీ అధ్యక్షురాలుగా మెస్రం మీనా, అదేవిధంగా జిల్లా సెక్రటరీగా మిర్జా అరీఫ్ బేగ్ బాధ్యతలు ఇవ్వడం జరిగింది. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి జిల్లా నాయకులందరూ పని చేయాలని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గడుగు మహేందర్, జిల్లా ఇన్‌చార్జి మెస్రం జంగుబాపు, జిల్లా మహిళ కన్వీనర్ ప్రేమకల పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని తేజాపూర్ గ్రామానికి చెందిన కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి తండ్రి రిటైర్డు టీచర్ గడ్డం భూమారెడ్డి ఇటీవల కాలంలో మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకొని వారికి భరోసా కల్పించారు. వారితో పాటు గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తోడసం శంకర్, మండల ప్రధాన కార్యదర్శులు సబ్లే సంతోష్, సోలంకి ప్రశాంత్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చొక్కపెల్లి రాములు, పట్టణ అధ్యక్షులు రాథోడ్ రాజశేఖర్, దళిత మోర్చ మండల అధ్యక్షులు ధర్మపురి రాగవులు, ఓబీసీ మోర్చా మండల కార్యదర్శి బాక్రే శేఖర్, పట్టేపు మహేందర్, మోహన్‌రెడ్డి, అశోక్, సిర రమణ పాల్గొన్నారు.

## సంఘం రికార్డుల పరిశీలన

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని పీఏసీఎస్‌లోని గురువారం సంఘ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలోని ఎస్ఏఓ ఎల్‌టీపీఎల్ లోన్స్ హాలో అరుణ వసూళ్లకు సంబంధించిన విషయాలను చర్చించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో చైర్మన్ కిషోర్, వైస్ చైర్మన్, సీఓ నాగభూషణం, సభ్యులు పాల్గొన్నారు.

## 1న మల్యాల అయ్యప్ప ఆలయ వార్షికోత్సవం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప ఆలయ వార్షికోత్స వాన్ని నూతన సంవత్సరం జనవరి 1 ఆదివారం రోజు నిర్వహిస్తున్నట్లు గురు స్వామి మిట్టపల్లి లక్ష్మినారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం ఆరట్టు మహోత్సవాన్ని నిర్వహించడంతో పాటు శ్రీ అయ్యప్పకు అభిషేకాలు ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు భిక్ష అనంతరం సాయంత్రం మండల పూజా వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి దీక్ష స్వాములతో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఆదిలాబాద్ వార్త

## దివంగత పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం

**- జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



రేయింబవళ్లు విధి నిర్వహణలో అవిశ్రాంతంగా శ్రమిస్తున్న జిల్లా పోలీసుల అనారోగ్య సమస్యలపై ప్రతి ఏటా మూడుసార్లు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సెప్టెంబర్ నెలలో అనారోగ్య కారణంగా మరణించిన ఇచ్చోడ మాజీ సీఐ వై రమేశ్‌బాబు కుటుంబ సభ్యులకు గురువారం ఉదయం హైదరాబాద్‌లో అడిషనల్ డీజీ వై నాగిరెడ్డి చేతుల మీదుగా రూ.16లక్షల విలువ చేసే భద్రత చెక్కులను అందజేశారు. ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, రాష్ట్ర పోలీసు సంఘం అధ్యక్షుడు వై గోపిరెడ్డి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కలిసి సీఐ భార్య వై కవిత రాజ్యం, పిల్లలు వై నికిత, వై తేజస్విలకు భద్రతకు సంబంధించిన మూడు చెక్కులను అందజేశారు. అనంతరం డీజీ మాట్లాడుతూ త్వరలోనే కుటుంబంలో ఒకరికి ఉద్యోగం వచ్చే విధంగా ప్రతిపాదనలు పింపినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పోలీస్ అధ్యక్షులు పోచ లింగం, విరాసత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర వలస కూలీ బలవన్మరణం

నస్పూర్, ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వాసి బొర్ర నాగార్జున (23) బలవన్మరణానికి పాల్పడినట్లు సిసిసి నస్పూర్ ఎస్సై రవి కుమార్ తెలిపారు. మృతుడు కొంత కాలంగా తన తమ్ముడు హరీష్‌తో కలిసి తాపీ మేస్త్రిగా పనిచేస్తూ, సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మి నగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్నాడని, మృతుడి మానసిక పరిస్థితి సరిగా లేక ఎప్పుడూ ముభావంగా ఉంటూ ఉండే వాడని, ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు, మృతుని తమ్ముడు హరీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవి కుమార్ తెలిపారు

## ఆర్కే న్యూటెక్ గని ఉద్యోగులఆర్థిక సాయం

నస్పూర్, ప్రభాతవార్త:



శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-న్యూటెక్ గని ఉద్యోగులు బెల్లంపల్లికి చెందిన సయ్యద్ యుబిన్ కుటుంబానికి ఆర్థిక సాయం చేసి, తమ ఉదారతను చాటుకున్నారు. తలసేమియా వ్యాధిలో బాధపడుతున్న ఆమె కుమార్తె గేసియా ఆపరేషన్ కోసం గని ఉద్యోగులు రూ.85,250 మొత్తాన్ని స్వచ్ఛందంగా విరాళాలుగా అందజేశారు. గురువారం గని ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్కే7 గ్రూపు ఏజెంట్ ఎన్.సత్యనారాయణ, తెబొగకాసం ఏరియా ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, ఆర్కే న్యూటెక్ గని మేనేజర్, స్వామిరాజు చేతుల మీదుగా ఆ మెత్తాన్ని సయ్యద్ యుబిన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్కే న్యూటెక్ గని రక్షణాధికారి కొట్టె రమేష్, తెబొగకాసం ప్రతినిధి బుస్సు రమేష్, పిట్ ఇంజనీర్ రాజగోపాల చారి, జేఓ స్టాన్లీ జోన్స్, వెంటిలేషన్ అధికారి శంకరయ్య, అండర్ మేనేజర్ మిట్టపల్లి శ్రీనివాస్, పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో 100 పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవం

- వైద్యరంగంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలుస్తోంది
- రామగుండం మెడికల్ కళాశాలలో సింగరేణి కార్మికుల పిల్లలకు ప్రత్యేక రిజర్వేషన్లు
- తెలంగాణ ప్రజలకు కంటికి రెప్పలా కాపాడుకుంటాం
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య,ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు



బెల్లంపల్లి, ప్రభాతవార్త :

బెల్లంపల్లి నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, నూతన డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య,ఆరోగ్య,ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు హాజరై, అభివృద్ధి పనులను ప్రారంభించారు. బెల్లంపల్లి ఏఎమ్‌సి మైదానంలో స్థానిక ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన బహిరంగసభలో మంత్రి హరీష్‌రావు పాల్గొని మాట్లాడారు. వైద్య రంగంలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో రావడం వల్ల, కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం వల్లనే అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కావాల్సిన సిబ్బందిని నియమిస్తామని అన్నారు. బెల్లంపల్లికి తలమానికమైన సింగరేణి కార్మికుల పిల్లలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పిస్తామని పేర్కొన్నారు. అనేక కంపెనీలను ప్రైవేటు పరం చేయాలని చూస్తుందని అన్నారు. అంతేకాకుండా నాలుగు బొగ్గు బ్లాకులను ప్రైవేటు పరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని తెలిపారు. 102 యేండ్ల చరిత్ర ఉన్న సింగరేని దేశంలోనే ఘన చరిత్ర ఉందని, సింగరేణి బ్రతకాలి అంటే బీజేపీ పోవాలని బీజేపీ హఠావో.. సింగరేణి బచావో.. అనే నినాదంతో ముందుకు సాగాలని అన్నారు. దేశంలో ఎక్కడాలేనివిధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని, బెల్లంపల్లి నియోజకవర్గంలో సీసీ రోడ్ల కోసం రూ.10 కోట్లను మంజూరు చేయిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా ఇబ్బంది చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని, దానికోసం ఇప్పటికే రాష్ట్రానికి రావాల్సిన రూ.30 వేల కోట్లను నిలిపివేసిందని, కేంద్రంపై మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, అటవీ,పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండె విఠల్, మంచిర్యాల జిల్లా జడ్పి చైర్మెన్ నల్లాల భాగ్యలక్ష్మి-ఓదెలు, మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, మంచిర్యాల జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరీ, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు లబ్ధిదారులకు 8 కోట్ల డ్వాక్రా రుణాలు, రైతుభీమా చెక్కులు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గ కేంద్రంలో నూతన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవ వెనుక తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలపై ఉన్న ప్రత్యేక ప్రేమ, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నిరంతర శ్రమ ఉందని అన్నారు. నియోజకవర్గ ప్రజలకే కాకుండా మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల పేద ప్రజలకు వైద్యపరంగా ఇబ్బందులు పూర్తిగా దూరమవుతాయని తెలిపారు. అదేవిధంగా బెల్లంపల్లి నియోజకవర్గ సమస్యలు పూర్తి అవగాహన ఉండి ఆ సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం శ్రమించే ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని అన్నారు. నియోజకవర్గంలో ఉన్న ఇతర సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర మంత్రులుగా తాము పూర్తిగా సహాయసహకారాలు అందిస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ప్రవీణ్, నియోజకవర్గ ఎంపీలు, జడ్పిటిసిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, బెల్లంపల్లి మున్సిపల్ చైర్మెన్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ రైతులు, మహిళలు, ప్రజలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





నిర్మల్ వార్త

## హక్కుల సాధనకోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

- జనవరి 27 నుంచి ఇందిరాపార్కు వద్ద ఆమరణ నీరాహారదీక్ష
- బిసి ఎ సాధనకోసం అన్నిసంఘాలు కలిసి రావావాలి
- ముదిరాజ్ నేతల పిలుపు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

ముదిరాజుల బ్రతుకు చిత్రాన్ని ఆవిష్కరించే బీసీఏ సాధన కోసం రాష్ట్రంలోని ముదిరాజ్ సంఘాలన్నీ రాజకీయాలకతీతంగా ఏకం కావాల్సిన అవసరం ఉందని తెలంగాణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జగన్‌మోహన్‌తో పాటు వివిధ ముదిరాజ్ సంఘాల నేతలు అల్లాదుర్గం సురేష్, సలేంద్ర శివయ్య, కొరివి లక్ష్మణ్, బుల్లెట్ వెంకన్న, రవీంధర్, దిగంబర్, నగేష్‌లు పిలుపునిచ్చారు. గురువారం బీసీ సాధికారత భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు నేతలు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. తెలంగాణ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జగన్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా, ఉపాధి అవకాశాల కోసం ముదిరాజులను బీసీ ఎలో చేర్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముదిరాజుల సామాజికవర్గం బలంగా ఉన్నప్పటికీ మన సమస్యలను గుర్తించి వాటికోసం ఒక నిర్దిష్టమైన విధానాలతో ముందుకు సాగకపోవడం వల్లే మన హక్కులు సాధించుకోలేకపోతున్నామని అన్నారు. బీసీ ఎ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27 నుంచి ఇందిరాపార్కు వద్ద ఆమరణ నిరాహారదీక్ష చేస్తామని జగన్మోహన్ ప్రకటించారు.

ఇందుకోసం జిల్లాల్లో సమావేశాలు నిర్వహించడంతోపాటు వివిధ రాజకీయ పార్టీలకు ముదిరాజులను బీసీఏలో చేర్చే విషయంపై ఉత్తరాలు రాసి ప్రత్యేకంగా వారితో చర్చించడం జరుగుతుందని అన్నారు. గత ఐదు దశాబ్దాల కాలంగా బీసీ ఏ సాధన కోసం పోరాడుతున్నప్పటికీ ప్రభుత్వాల నుంచి సానుకూల స్పందన రావడం లేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. దివంగత వైయస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో జీవో నెంబర్ 15 ద్వారా ముదిరాజులను బీసీఏలో చేర్చినప్పటికీ ఆ వెంటనే దానిని హైకోర్టు కొట్టివేయగా ఈటెల రాజేంధర్‌తో పాటు ఇతరుల సహకారంతో సుప్రీంకోర్టులో లీవ్ పిటిషన్ వేసినప్పటికీ ఇటీవలనే దానిని సుప్రీంకోర్టు డిస్మిస్ చేసి బిసి కమీషన్‌కు తిరిగి పరిష్కారం కోసం పంపివేసిందని, అది జరిగి రెండు నెలలు గడిచినా ఎవరు దానిపై ఊసెత్తకపోవడం విచారకరమన్నారు. అందరి సహకారంతో ఈనెల 27 నుంచి నిర్వహించే ఆమరణ నిరాహార దీక్షకు అందరూ మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అన్నిసంఘాలు ఒకేవేదికపైకి వచ్చి ముదిరాజులు ఎదుర్కొంటున్న బీసీఎ సాధన కోసం సర్కారును నిలదీయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 1970-72 ప్రాంతంలో అనంతరామన్ కమీషన్ సిఫార్సుల ఆధారంగా నేటికి బిసిల రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి తప్పా కొత్తగా ఏ ఒక్క జాతిని కూడా బీసీఏలో చేర్చలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ముదిరాజులపై జరుగుతున్న అత్యాచారాలను వీడీసీలు పెడుతున్న ఆంక్షలు కులబహిష్కరణ లాంటి దుర్మార్గమైన చర్యలకు వ్యతిరేకంగా కదలాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన ముదిరాజ్ సంఘ నేతలు యాదగిరి శ్రీనివాస్, లక్ష్మణ్, జానకీరామ్, బిక్షపతి, వెంకటస్వామి, బండి కృష్ణతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొని ఆమరణ నిరాహారదీక్షకు తమ సంఘీభావాన్ని ప్రకటించారు.



## పురుగుల మందు తాగి
# యువకుడు మృతి

ఓదెల, ప్రభాత వార్త:



పురుగుల మందు తాగి అభిలాష్ అనే యువకుడు మృతి చెందిన సంఘటన ఓదెల మండలంలో జరిగింది. వివరాల ప్రకారం.... ఓదెల మండలంలోని కొలనూర్ రైల్వే గేట్ దగ్గరలో ఉన్న రోడ్డు కల్వర్టు వద్ద సుల్తానాబాద్ మండలం మద్దికుంట గ్రామ పంచాయతీ పరిధీలోని దుబ్బపల్లి గ్రామానికి చెందిన వీరవేణి అభిలాష్ (16) పురుగుల మందు తాగి మృతి చెందాడని, అభిలాష్ సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిఈసి ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడని, తన కుమారుడు కనిపించడం లేదని అప్పటి నుంచి అతని కోసం వెతుకుతున్నామని యువకుని తల్లిదండ్రులు తెలిపారు. సంఘటన స్థలానికి పోత్కపల్లి ఎస్ఐ మహేందర్ యాదవ్ చేరుకుని పరిశీలించారు. యువకుని తండ్రి వీరవేణి కనకయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మహేందర్ తెలిపారు.

## జగిత్యాల ఓల్డ్ హై (ప్రభుత్వ) స్కూల్ విద్యార్థులు బాసరకి విహారయాత్ర

జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఓల్డ్ హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు పుప్పాల రామచంద్రం సహకారంతో విహారయాత్రకు వెళ్లారు. రామచంద్రం విద్యార్థులకు బస్సుతో పాటు ప్యాడ్‌లు, కంపాస్ బాక్సులు, పెన్లు అందజేశారు. బాసరలోని సరస్వతి దేవాలయంలో విద్యార్డులను పూజారులు ఆశీర్వదించి దీవించారు. అనంతరం పర్యటక ప్రాంతం అయిన అలీ సాగర్, సారంగాపూర్ లోని ఆంజనేయ స్వామి దేవాలయంను విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్బంగా ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్డులు, రామచంద్రం గారికి దన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు రామానుజం, ఉపాధ్యాయులు ఆనందరావు, రజిత, విద్యాదేవి, మునీంద్ర, రవి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ పిల్లలకు స్కూల్‌లో 50 శాతం రాయితీ

### కల్పించాలని కలెక్టర్‌కు వినతి

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు స్కూల్ ఫీజ్‌లో 50 శాతం రాయితీ కల్పించాలని జిల్లా కలెక్టర్ జి.రవికి టియుడబ్ల్యూజెఎచ్-143 (ఐజెయు) యూనియన్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు గంగుల రాంగోపాల్, టియుడబ్ల్యూఎచ్-143 జిల్లా అధ్యక్షులు శికారి రామకృష్ణ, ఎలక్ట్రానిక్స్ మీడియా అధ్యక్షుడు దొమ్మటి అంజూగౌడ్, ప్రింట్ మీడియా ప్రదాన కార్యదర్శి సందుపట్ల రాజేశం, ఎలక్ట్రానిక్ మీడియా ప్రదాన కార్యదర్శి వోడ్యాటి ప్రవీణ్, కోరుట్ల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్‌లు గురువారం వినతి అందజేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ లేకా సంస్థ ఐడీ కార్డు ఉన్న సరే యాబైశాతం చంద్రశేఖర్ స్కూల్ ఫీజులో రాయితీ ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు.

## బిఆర్‌ఎస్ రామగుండం నియోజక వర్గ యూత్ కో ఆర్డినేటర్‌గా బాసంపల్లి

గోదావరిఖని, ప్రభాతవార్త.



బిఆర్ఎస్ రామగుండం నియోజక వర్గ యూత్ కో ఆర్డినేటర్‌గా బాసంపల్లి జడ్సన్ నియమితులయ్యారు. గురువారం రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యా లయం ఆవరణలో బాసంపల్లి జడ్సన్‌కు నియామకపు ఉత్తర్వులను అందజేశారు. నియోజక వర్గంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. తనను నియమించినందుకు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు, సహకరించిన మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావుకు బాసంపల్లి జడ్సన్ కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

## విద్యార్థులకు పోషకాహార పానీయం పంపిణీ

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని నడికుడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు శ్రీసత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా ఉదయం పోషాకార పానీయం రాగి అంబలిని గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, ఎస్ఎంసి చైర్మెన్, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న సాగుపై దళిత రైతులకు శిక్షణ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విద్యాలయం, వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్, అఖిల భారత మొక్కజొన్న పరిశోధన కేంద్రం ఐసిఏఆర్ సౌజన్యంతో తిమ్మాపూర్ మండలం బాలయ్యపల్లిలో రైతులకు యాసంగిలో మొక్కజొన్న సాగు, అధిక ఉత్పత్తిపై శిక్షణ ఇచ్చారు. సాంకేతిక సూచనలు, సలహాలు అందించారు. ముందుగా కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ డి. శ్రావణి అతిధులకు, రైతులకు స్వాగతం పలుకుతూ కార్యక్రమం ఉద్దేశాన్ని తెలిపారు. అనంతరం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జి. మంజులత కార్యక్రమానికి అధ్యక్షతన వహిస్తూ వర్సిటీ ముఖ్యమైన కార్యక్రమాలు, రైతులకు సాంకేతికక పరిజ్ఞానం అందించే దిశగా వివరించారు. యాసంగి మొక్కజొన్నలో అధిక ఉత్పత్తికి సాంకేతిక సూచనలు, సలహాలపైన డాక్టర్ పి. మధుకర్ రావు మొక్కజొన్నలో ప్రత్యేక రకాల గురించి డాక్టర్ జి. ఉషారాణి, మొక్కజొన్నలో వివిధ సంకర రకాలు వాటి గుణగణాలు, కత్తెర పురుగు నివారణ చర్యలు గురించి డాక్టర్ డి. శ్రావణి వివరించారు. తర్వాత 55 మంది షెడ్యూల్ కులాల రైతులకు 12 కిలోల మొక్కజొన్న కరీంనగర్ మక్కా - 1 విత్తనం, టార్పాలిన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గనిమ్మ, ఎంపిటిసి పద్మ, జిల్లా వ్యవసాయ అధికారి ప్రతినిధి అంజని, వ్యవసాయ సహ సంచాలకులు బి. శ్రీనివాస్, ఉద్యానశాఖ అధికారి స్వాతి, ఆత్మా ప్రతినిధి సునీల్, మండల వ్యవసాయ అధికారి సురేందర్ నాయక్, వ్యవసాయ విస్తరణ అధికారి స్వామి, ఆదర్శ రైతులు సంపత్ రావు, శ్రీనివాస్, సుమారు 95 మంది దళిత రైతులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులచే బోధించే కృత్యాధార పద్ధతుల వల్ల విద్యార్థుల్లో విజ్ఞానాభివృద్ధి

పాలకుర్తి, ప్రభాతవార్త.



ఉపాధ్యాయులచే బోధించే కృత్యాధార పద్ధతుల వల్ల విద్యార్థుల్లో విజ్ఞానాభివృద్ధి జరుగుతుందని సర్పంచ్, కేశోరాం కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షులు సూర సమ్మయ్య అన్నారు. పాలకుర్తి మండలం బసంతనగర్ జడ్పిహెచ్ఎస్‌లో ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా స్టాల్‌ను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ బడుగలలో విద్యార్థులకు ఉత్తమ బోధన చేయాలని, వారి భవిష్యత్ కోసం గుణాత్మక విద్య అందించాలని మండల స్థాయి టిఎల్ఎం మేళాను ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఎంపిడిఓ లలితా మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టు కార్యక్రమం బడులలో విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నోడల్ అధికారి జి.మల్లేశం, క్లస్టర్ నోడల్ అధికారులు ఇ.మాధురి, ఎం.శ్రీనివాస్, ఆర్‌పిలు ఎన్.రవి, పి.విద్యాసాగర్, కె.ప్రకాష్ రావు, ఆర్గనైజర్లు ఆర్.దత్తమూర్తి, కె.ఆనంద రావు పాల్గొన్నారు. మండలంలోని 26 బడుగల నుంచి తెలుగు, పరిసరాల విజ్ఞానం విషయాలలో ఉపాధ్యాయులు బోధనోపకరణాలను ప్రదర్శించారు.

# రాష్ట్రపతిని మర్యాదపూర్వకంగా కలిసిన ఐటిడిఏ పీవోలు

### -గిరిజనులకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై వివరణ

భద్రాచలం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలోని ఐటిడిఏలా పరిధిలోని మారుమూల దట్టమైన ఆదివాసీ గ్రామాలలో నివసిస్తున్న కొండరెడ్లు, చెంచులు, కొలం ఆదివాసీ తెగ గిరిజన కుటుంబాలకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ప్రత్యేక నిధులతో వారి గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుని, వారిని అభివృద్ధి దిశగా తీసుకుని వెళ్ళడానికి ప్రత్యేకంగా అదికారులు కృషి చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి, కమిషనర్ క్రిష్టియనా జడ్‌ఛాంగ్తూ అన్నారు. గురువారం హైద్రాబాద్‌లోని బొల్లారంలో శీతాకాలం విడిదికి వచ్చిన రాష్ట్రపత్రి ముర్మును, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసైసౌందరరాజన్, తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు సత్యవతిరాథోడ్‌తో మూడు ఐటిడిఏల ప్రాజెక్టు అధికారులు, స్పెషల్ సెక్రటరి, అడిషనల్ డైరెక్టర్, మూడు ఐటిడిఏల పీవోలు మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. మారుమూల ప్రాంత ఆదివాసీ గ్రామాల్లో నివసిస్తున్న భద్రాచలం ఐటిడిఏ తరుపున కొండరెడ్లు, ఉట్నూరు తరుపున కొలం గిరిజనులు, మననూరు తరుపున చెంచులు, అధికారులతో రాష్ట్రపతిని కలిసి గిరిజనులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. బాహ్య ప్రపంచానికి దూరంగా ఉన్న ఈ గిరిజనుల కుటుంబాలకు వారి జీవనోపాధికి గ్రామాలలో జీసీసీ ద్వారా డీఆర్‌డీపీలు అంగన్‌వాడీ సెంటర్లు ట్రైకార్ ద్వారా రుణాలు, గ్రామాలకు రోడ్డు సౌకర్యం, స్వచ్ఛమైన మంచినీరు, ఆర్‌వో ప్లాంట్‌లు, గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు గిరిపోషణ వైద్యసౌకర్యం అందించడం, పాఠశాలల్లో ఫర్నిచర్‌తో పాటు పాఠశాలలో చదివే పిల్లలకు యూనిఫాం, ఆట వస్తువులు, నిరుద్యోగులైన యువకులకు హ్యాండ్ క్రాఫ్ట్ రుణాలు, గ్రామాల్లో ఇండ్లు, ట్రాక్టర్లు కార్లు, ఇతర ఆర్టికల్స్‌తో పాటు గిరిజన యువకులకు, మహిళలకు జీవనోపాధి పెంపొందించుకోవడానికి వారి అభిరుచిని బట్టి షాపింగ్‌కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి వారి జీవనోపాధికి అన్ని సమకూర్చడం జరుగుతుందని అన్నారు. అనంతరం రాష్ట్రపతి, గవర్నర్ మారుమూల ప్రాంత గిరిజనుల కోసం గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు చేస్తున్న కృషిని అభినందిస్తూ, ఈ గిరిజనుల అభివృద్ధికి తప్పనిసరిగా మా వంతు సహకారం అందిస్తామని తెలిపి వారిని కలవడానికి వచ్చిన గిరిజనులతో మాట మంచి మాట్లాడి వారి యొక్క యోగక్షేమాలు తెలుసుకుని అందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ స్పెషల్ సెక్రటరి శ్రీధర్, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్‌పోట్రు, ఊట్నూరు పీవో వరుణ్‌రెడ్డి, ఏటూరునగారం పీవో అంకిత్, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్‌రెడ్డి, ఎస్.వో సురేష్‌బాబు, ఆదివాసీ ప్రజలకు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరికి వారే యమునా తీరే

**మొదటిపేజీ తరువాయి:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడి చేపడుతున్న సంక్షేమ పథకాలు, ధేశాభివృద్ధి, ప్రపంచ దేశాలలో భారత దేశ స్థానం రోజురోజుకు పేరుగుతుండడంతో యువకులు, మధ్యవసువారు బిజెపికి అకర్షితులు అవుతున్న విషయం తెలిసిందే. రాష్ట్రంలో అధినాయకత్వం వచ్చే అసెంబ్లి ఎన్నికలలో రాష్ట్రంలో 90 స్థానాలు గెలిచే ధిశగా కార్యచరణలు రూపోందిస్తు ముందుకు సాగుతున్నారు. కాగా పార్టీ భలోపేతానికి, విజయాలకు అనేక అవకాశాలు ఉన్నాయని ముందుకు పోవాలని ప్రతి సమావేశంలో పేర్కోం టున్న విషయం తెలిసిందే. కాగా ఇలాంటి అవకాశాలను వినియోగించుకోని జిల్లాలో బిజెపి భలోపేతానికి కృషి చేయాల్సిందిపోయి నాయకుల మధ్య వర్గపోరు, ఈ పోరుతో రెండ క్యాడర్ నాయకులు ఎవరికి వైపు ఉండాలి, ఎవరికి మద్దతు ఇవ్వాలి,ఎవరి తోని పనిచేయాలి, హై కమాండ్ దర్నా, రాస్తారోకో, నిరసనలు, కలెక్టర్, అర్డిఓ, తహశీల్ధార్‌లకు వినతి పత్రాలు ఇవ్వాలని అదేశాలు వస్తే ఎవర్గం పైపు ఉండి కార్యక్రమాలలో పాల్గోనాలని మీమాంసలో ఉండి అయా కార్యక్రమాలలో పాల్గొనకుండానే ఉంటు కాలం వెల్లదీస్తున్నారు. ఎంతో మంది రాష్ట్ర, జాతీయ నాయకులు జగిత్యాలకు వస్తున్నారు కాని వీరి మధ్య ఉన్న విభేదాలను తోలగించడం ఎవరి తరం కావడం లేదు. వచ్చే సంవత్సరం అసెంబ్లి ఎన్నికలు ఉన్న విషయం తెలిసిందే. కాగా జిల్లా కోందరు ఉత్సహ వంతులు బిజెపి టికెట్ అశిస్తూ పార్టీలో చేరుతున్నప్పటికి పార్టీ అధిష్టానం మాత్రం ఎలాంటి టికెట్ విషయమై హామీలు ఇవ్వడం లేదు. కానీ బిజెపి పార్టీలో చేరుతున్న వారు మొదటఉత్సహంగానే చేరుతున్నటికి పార్టీలోకి వచ్చాకా ఈ వర్గ విభేధాలతో సతమత మవుతున్నట్లు సమాచారం.

**సీనియర్లను విస్మరించడంతోనే జిల్లాలో మొదలైనం విభేదాలు..**

జగిత్యాల జిల్లాలో గత 20 నుండి 30 సంవత్సరాలుగా బిజెపి పార్టీ భలోపేతానకి కృషి చేసిన పలువురిని విస్మరించడంతోనే జిల్లాలో వర్గ విభేదాలు మొదలైపట్లు సమాచారం. దీంతో గత కోన్ని సంవత్సరాలనుండి పార్టీలో నాయకుల మద్య సమన్వ లోపం ఎక్కువ పేరిగింది. దీంతో జిల్లాలో పార్టీ లో నిరుత్సహం మొదలు కాగా కార్యకర్తలతో ఉత్సహం తగ్గిందని పలువురు వాపోతున్నారు.

**పార్టీలో కొత్త వాల్లు**

**చేరుతున్న మారని పరిస్థితులు..**

బిజెపి లో కొత్తవారు చేరుతున్నప్పటికి మొదటి నుండి ఉన్న వర్గ పోరు, వర్గ విబేదాలతో ఉన్న నాయకులను ఎలా కలుపుక పోయోది అనే మీమాంసలో ఉంటు, ఎవరి దగ్గరకు వెల్లితే ఎలా ఉంటుందో అదిష్టానానికి ఎలాంటి సంకేతాలు వెలుతాయో నని భయంభయంగా ఎవరి దగ్గరకు వెల్లక సీనియర్లను, అందరిని కలుపుకోని పోలేక పోవడంతో జిల్లాలో పార్టీకి తీవ్ర నష్టం జరుగుతుంది.

**కొందరు నాయకుల అలక.**

జిల్లాలో నామినేటెడ్ పదవులు ఇచ్చారని అపదవులు న్యాయ భద్దంగా ఇవ్వలేదని సీనియర్లను గుర్తించలేదని అదిష్టానం సీనియర్లను గుర్తించ లేదని పని చేసిన వారికి గుర్తింపు లేదని సీనియర్లకు అన్యాయం జరిగిందని ఇప్పటికి కొందరుసీనియర్‌నాయకులు వాపోతున్నారు.

సీనియర్లను గుర్తించి సమన్వయపరుచాలి..

ఇప్పటికైన బిజెపి అధిష్టానం జగిత్యాల జిల్లాలోని బిజెపి సినియర్ నాయకులను గుర్తించి, వారి వారి మద్య ఉన్న భేదాభిప్రాయాలను తెలుసుకోని సమన్వయం చేసి వర్గపోరు లేకుండా చేయాలని పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.

జిల్లాలో ఉత్సహంగా ఉన్న కార్యకర్తలు ..

జగిత్యాల జిల్లాలో బిజెపి కార్యకర్తలు మాత్రం ఎంతో ఉత్సహంగా ఉన్నారు. రాయికల్ మండలంతో పాటు, జగిత్యాల టౌన్, కోరుట్ల ప్రాంతాలలో బిజెపి ఎంతో భలంగా ఉన్నదని చెప్పవచ్చు. కాని ఇప్పటికైన జగిత్యాల జిల్లాలో ఉన్న వర్గపోరు, వర్గ విభేదాలు సమసి పోవాలంటే నిజామాబాద్ ఎంపి అర్వవింద్ పత్యే దృష్టి పెట్టి మండలాల వారిగా సీనియర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి, వారిలో ఉన్న సమస్యలు విభేదాలను గుర్తించి, కోత్తగా చేరిన వారి సమస్యలు తెలుసుకోని అందరి మద్యన ఐఖ్యతకు కృషి చేయాల్సి ఉంటుంది. దీంతో జగిత్యాల జిల్లాలో బిజెపి భలోపేతం కావడంతో పాటు కార్యకర్తలు ఉత్సహంతో పనిచేయడంతో గ్రామగ్రామాన గడప గడపకు బిజెపి నినాదం వెల్లుతుందని పలువురు పేర్కొంటున్నారు.

## నగురంలో రైతు
# అనుమానస్పద మృతి
### -- హత్య చేశారని కుటుంబ సభ్యుల ఆరోపణ

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మండలంలోని నగురం గ్రామంలో పైడాకుల లింగయ్య (50) అనే రైతు గ్రామంలోని తన వ్యవసాయ భూమి వద్ద అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.... నగురం గ్రామంలో పైడాకుల లింగయ్య, ఉప్పల రాజయ్య (మేన బావ బామ్మర్ధులు) బంధువులు, వీరి మధ్య గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయ కుటుంబ సభ్యులు గ్రామస్థులు తెలిపారు. ఈ మధ్య వీరిద్ధరి మధ్య జరుగుతున్న పంచాయతీ పెద్ద మనుషుల సమక్షంలో జరిగిందని ఆ పంచాయతీ పెద్ద మనుషులు ఇచ్చిన తీర్పు పైడాకుల లింగయ్యకు మనస్ధాపానానికి గురిచేసినట్లు అప్పటి నుండి అదే విషయంపై మానసికంగా కృంగిపోతున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. పైడాకుల లింగయ్యకు మూడున్నర ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా దానికి తోడు పైడాకుల చంద్రయ్యకు సంబంధించిన కొంత భూమిని కౌలుకు తీసుకుని దానిలో మిర్చి, పత్తి, వరి సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడని వారు తెలిపారు. పైడాకుల లింగయ్య, పుప్పాల రాజయ్యకు మధ్య వ్యవసాయ బావి కొరకు ఇద్దరు కలిసి కొంచెం భూమిని గతంలోనే ఇచ్చి అక్కడ బావి తవ్వించుకున్నారని కానీ ఆ బావి దగ్గరికి వెళ్లడానికి దారి లేక ఇరువర్గాల మధ్య తరుచూ గొడవలు జరుగుతున్నాయని గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపారు. ఇదిలా ఉండగా బుధవారం రాత్రి మిర్చి పంటకు మందు కొట్టడాడనికి పురుగుల మందు తీసుకువస్తానని ఇంట్లో నుండి వెళ్ళిన లింగయ్యగ్రామంలోని ఒక ఫర్టిలైజర్ షాప్ వద్ద కాసేపు కూర్చోని తనకు ప్రాణభయం ఉందని అని చెప్పుకుంటూ మందు డబ్బా తీసుకుని తన వ్యవసాయ భూమి వద్దకు వెళ్ళినట్లు గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపారు. అలా వెళ్ళిన వ్యక్తి ఉదయం వరకు రాకపోయేవారికి గ్రామస్థులు, కుటుంబ సభ్యులు వెతుకుతుండగా తన వ్యవసాయ భూమి వద్ద విగత జీవిగా పడి ఉండడాన్ని గమనించారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు వారు తెలిపారు.



**- మృతిపై అనుమానాలు ఎన్నో.....??**

పైడాకుల లింగయ్య మృతిపై అనుమానాలు ఉన్నట్లు మృతుడి కుమార్తె సౌమ్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిసింది. కాకతీయ మెడికల్ కాలేజీలో బిఎస్‌సి నర్సింగ్ చదువుతున్న సౌమ్య మా నాన్నకు ప్రాణభయం ఉందని గతంలో ఎప్పుడు మాకు చెబుతూ ఉండేవారని పుప్పాల రాజయ్య కుటుంబంతో మాకు విభేధాలు ఉన్నాయని గతంలో పుప్పాల రాజయ్య కుమారుడు అనిల్ మా నాన్నను చంపడానికి గొడ్డలితో వచ్చాడని అప్పుడు అదృష్టం బాగుండి తప్పించుకున్నడని ఆమె తెలిపింది.ఏది ఏమైనా నిజానిజాలు పోస్టుమార్టం రిపోర్ట్ వస్తేగాని తెలిసే అవకాశం లేదు. మృతుడి కుమార్తె పైడాకుల సౌమ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు జమ్మికుంట రూరల్ సిఐ జె. సురేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మోడల్ పాఠశాలలను వారంలోగా పూర్తిచేయాలి
### - జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో గురువారం రోజు జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ అలీ జిల్లా ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన ఊరు మనబడి కార్యక్రమం కింద ఎంపికైన మోడల్ పాఠశాలలు మండలాల వారీగా పనుల ప్రగతిపై పరిశీలించారు. వారం రోజుల్లోగా పనులన్నీ పూరత్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈవో రవీంధర్‌రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి రాజేశ్వర్‌లు పాల్గొన్నారు.



## నడి రోడ్డుపై ప్లే కార్డులతో వినూత్న నిరసన

### - బంగారు తెలంగాణ అంటే ఇదేనా..?
### - ప్రజల ప్రాణాలు పోయిన పట్టించుకోరా సిఎం సారూ...!
### - జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



ఇసుకను అధిక లోడుతో అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక లారీలతో జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని మానేరు పరివాహ ప్రాంత సమీప గ్రామాలలోని గ్రామాల రోడ్లు శిధిలమై అద్వాన్నంగా మారిన ప్రమా దాలు జరిగిన ఎవరు పట్టించు కోవడం లేదని జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలోని నడి రోడ్డుపై కూర్చోని జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ ప్లే కార్డులు పట్టుకుని వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ.... మా హుజురాబాద్ నియోజకవర్గంలోని మా మానేరు ఇసుక ఎంతైనా తీసుకెళ్లండి అయ్యా...!!! కానీ మా రోడ్ల పరిస్థితి ఏంటి...!! అని ప్రశ్నించారు. ప్రమాదాలు జరుగుతున్న అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. మాకు ఈ సమస్యకు పరిష్కారం ఎక్కడ దొరుకుంది అయ్యా...!!! బంగారు తెలంగాణ అంటే ఇదేనా మీరు చేసిన అభివృద్ధి ఇదేనా..? అని ప్రశ్నించారు. సిఎం సారూ స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ధ్యానం మీ జీవితంలో భాగమైనప్పుడు ఒక్క ఆలోచన కూడా వృధా కాదు
### -- మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



ధ్యానం మీ జీవితంలో ఒక భాగమైనప్పుడు ఒక్క ఆలోచన కూడా వృధా కాదని మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య అన్నారు. బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో జమ్మికుంటలో నిర్వహించిన అమృత మహోత్సవం కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఈ కార్యక్రమంలో బ్రహ్మ కూమారీస్ వరంగల్ సబ్ జోన్ ప్రధాన నాయకురాలు బికె సవిత బహెన్ జీ ప్రత్యేక సందేశం ఇస్తూ అందరికి అద్భుతమైన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెడ్ మాస్టర్ సదానందం, మీడియా జర్నలిస్ట్ బాబు రావు, సిస్టర్ బికె. శ్రీలత, సిస్టర్ బికె చైతన్య, బ్రహ్మ కుమారీలు నిర్వాహకులు బికె. నిర్మల, సిస్టర్ (జమ్మికుంట సెంటర్), బికె. ప్రణీత సిస్టర్ ( హుజురాబాద్ సెంటర్ ) తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌గా డా.వేణుగోపాలచారి

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ (రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ) చైర్మెన్‌గా నిర్మల్‌కు చెందిన డాక్టర్ ఎస్.వేణు గోపాలచారి నియమితు లయ్యారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ ఉత్తర్వులను జారీచేశారు. పదవి చేపట్టిన నాటి నుంచి రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్నారు.



# మన ఊరు మన బడి కార్యక్రమం పనులు బాగా చేశారు

**- సర్పంచ్, సెక్రటరీని అభినందించిన జిల్లా కలెక్టర్**



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ గ్రామీణ మండలం చెక్కపల్లి గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమం కింద చేపట్టిన పనులు బాగున్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సర్పంచ్ అడ్డిక జయపాల్‌రెడ్డి, సెక్రటరీ చందనలను అభినందించారు. గురువారం వేములవాడ గ్రామీణ మండలం చెక్కపల్లి, నూకలమర్రి, బంజారుపల్లిలో ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు మన బడి కార్యక్రమం కింద చేపట్టిన కాంపౌండ్ వాల్, తాగునీటి సరఫరా, ఎలక్ట్రిఫికేషన్, కిచెన్ షెడ్, ఇతర మరమ్మతు పనులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. చెక్కపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.9 లక్షల 25 వేలతో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేయాలని ఇరిగేషన్ కార్యనిర్వహక ఇంజనీరు అమరేందర్‌రెడ్డిని ఆదేశించారు. నిర్మాణం పూర్తి అయిన కిచెన్ షెడ్‌ను పొగ త్వరగా వెళ్లేలా వెంటిలేషన్ ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలలో ఖాళీ స్థలం అధికంగా ఉన్నందున తెలంగాణ క్రీడా ప్రగతి ప్రాంగణం ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. చెక్కపల్లి ఎంపీపీఎస్‌ను మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గ్రామపంచాయతీని సందర్శించారు. జీపీ కార్యాలయంలో ఎక్కువగా ఉన్న మెమోంటోలను చూసి వాటి గురించి సర్పంచ్‌ను వివరాలు అడిగారు. కబడ్డీ టోర్నమెంట్‌లో రాష్ట్ర వ్యాప్తంగా గెలుచుకున్న అవార్డులని కలెక్టర్‌కు సర్పంచ్ తెలిపారు. ఆసక్తిగా విన్న కలెక్టర్ పాఠశాలలోనే అధునాతన కబడ్డీ కోర్టును ఏర్పాటు చేస్తామని చెప్పారు. కబడ్డీ అభివృద్ధి కోసం ఏదైనా ప్రణాళికతో వస్తే ఆర్థిక సహకారం అందిస్తామన్నారు. అనంతరం నూకలమర్రి జడ్పీహెచ్‌ఎస్, ఎంపీపీఎస్‌లో రూ.26 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలన్నారు. జడ్పీహెచ్‌ఎస్‌లో లైబ్రరీ నిర్వహణ బాగాలేదని విద్యార్థులకు అనువుగా ఉండేలా మార్పులు చేయాలన్నారు. ఎంపీపీఎస్ స్కూల్‌లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను స్వయంగా పరిశీలించి విద్యార్థులను అభినందించారు. పాఠశాల ఆవరణలోనే ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి విద్యార్థులు గర్భిణీలకు అందిస్తున్న సేవలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలరాజుపల్లి ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమం కింద చేపట్టిన పెద్ద పనులను, నరేగా ద్వారా పాఠశాలల్లో చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణం, వంటగది నిర్మాణం పనులను సంక్రాంతిలోగా పూర్తిచేయాలన్నారు. అన్ని స్కూల్‌లలో ల్యాండ్ స్కేపింగ్‌కు ప్లాన్ చేయాలన్నారు. మోడల్ స్కూల్‌లో పెండింగ్ పనులను జనవరి 5వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. జనవరి తర్వాత ఒక్క సివిల్ వర్క్ పెండింగ్‌లో ఉండవద్దని చెప్పారు. మన ఊరు మన బడి కార్యక్రమం కింద చేపట్టే పనులకు నిధులకు కొరత లేదని, బిల్లులు సమర్పించిన వెంటనే విడుదల చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ధనాలకోట రాధాకిషన్, ఇరిగేషన్ కార్యనిర్వాహక ఇంజనీర్ అమరేందర్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

# జిల్లా స్థాయి యువజనోత్సవ పోటీలలో పాల్గొనేందుకు పేర్లు నమోదు చేసుకోవాలి

**- జిల్లా యువజన, క్రీడల అధికారి వై.తిరుపతి రావు**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జాతీయ యువజన ఉత్సవాలు 2023లో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వహించే యువజనోత్సవ పోటీలలో పాల్గొనేందుకు ఆసక్తి గల వారు 2023 జనవరి 2లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా యువజన, క్రీడల అధికారి వై.తిరుపతి రావు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక అమర్ చంద్ కల్యాణ మండపంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు జనవరి 4న ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. భారతీయ జానపద శైలికి సంబంధించి జానపద నృత్యం బృందంలో గరిష్టంగా 20 మంది గల బృందంచే 1 నిమిషాల కాలపరిమితికి లోబడి ప్రదర్శించాలని, జానపద గీతాలలో గరిష్టంగా 10 మంది సభ్యులు గల బృందం 7 నిమిషాల గరిష్ట కాలపరిమితికి లోబడి ప్రదర్శన ఉండాలని, సినిమా పాటలు అనుమతించబడవని తెలిపారు. ఆసక్తి గల 15 నుంచి 29 సంవత్సరాల లోపు వయస్సు గల జిల్లాలోని యువతీ, యువకులు మాత్రమేఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని, జనవరి 2లోగా సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని రూం నెంబర్ 225లో గల జిల్లా యువజన, క్రీడల అధికారి కార్యాలయంలో తమ బయోడేటాను, జనన ధ్రువీకరణ పత్రం జత చేసి అందించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని తిరుపతి రావు సూచించారు.

# సిఎంఓఎఐ నాయకులతో సమావేశం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏరియా జిఎం ఎ.మనోహర్ సిఎంఓఎఐ ఆర్జీ 2 నాయకులతో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఆర్జీ 2 ఏరియాలోని అధికారులకు సంబంధించిన సమస్యలను ఈ సందర్భంగా జిఎం దృష్టికి తీసుకు పోయారు. జిఎం వాటిపై సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో ఆర్జీ 2 సిఎంఓఎఐ అధ్యక్షులు జి.మోహన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఎ.సంపత్, సెక్రటరీ రాంరెడ్డి, సిఎంఓఎఐ నాయకులు దీటి చంద్రమౌళి, కొత్త చంద్రమౌళి, తిరుపతి రెడ్డి, డిజిఎం, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డాక్టర్ మహిపాల్ తదితరులున్నారు.

# ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను జాప్యము లేకుండా సత్వర పరిష్కారం చూపాలి

**- ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం గురించి ప్రజానీకానికి అవగాహన కల్పించాలి**

**- పెండింగ్ కేసుల పరిష్కారానికి అధికారులు శ్రద్ధ చూపాలి**

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి**






**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులను జాప్యము లేకుండా త్వరగా పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం అందించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.బుధవారం రోజున జిల్లా సమీకృత కార్యాలయంలో షెడ్యూల్డ్ కూలాల అభివృద్ధి శాఖ,జగిత్యాల ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల లబ్దిపై కమిటీ సభ్యులు చర్చించారు.ముఖ్యంగా జిల్లాలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు వివిధ స్థాయిలలో పెండింగ్లో ఉన్నాయని,వాటి పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.అదే విధంగా అన్ని గ్రామాలలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం గురించి ఎస్సీ,ఎస్టీ లతో పాటు మిగితా ప్రజానికానికి అవగాహన కల్పించాలని తద్వారా ఎస్సీ,ఎస్టీలపై ఆఘాయిత్యాలను నిరోధించగలమని,ఎస్సీ,ఎస్టీ లపై జరుగుతున్న అన్యాయాలను ఆరికట్టేందుకు ఈ చట్టాన్ని ప్రభుత్వం తీసుకువచ్చిందని,ఈ చట్టాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ జి.రవి ఆదేశించారు.ప్రతి నెల జరిగే పౌరహక్కుల దినోత్సవంలో తహశీల్దార్లు,ఎస్ఐ,మండల స్థాయి అధికారులు,తప్పకుండా హాజరు కావాలని ఆదేశించారు. జిల్లా ఎస్పి సింధూ శర్మ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలు పట్ల దురాగతాలను అరికట్టాలని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత,ఆర్డీవో మాధురి,మెటుపల్లి ఆర్డీవో వినోద్,డిఎస్‌పి ప్రకాష్,రవీంధర్‌రెడ్డి సిఈవో జెపి రామానుజం,ఎస్సీ అబివృద్ధి శాఖ అధికారి కె.రాజ్‌కుమార్, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు,వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రేషన్ సరుకులను లబ్ధిదారులకు సకాలంలో అందించాలి

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రజాపంపిణీ వ్యవస్థలో రేషన్ షాపుల ద్వారా వినియోగదారులకు సకాలంలో సరుకులను అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం వేములవాడ గ్రామీణ మండలం నాగయ్యపల్లె గ్రామంలోని రేషన్ షాపును ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు పారదర్శక విధానంలో రేషన్ అందుతుందా, పంపిణీపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. క్షేత్రస్థాయిలో గ్రౌండ్ రియాలిటీని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దుకాణాల్లో నిర్వహించే స్టాక్ రిజిష్టర్, స్టాక్ తెలిపే బోర్డులు, బయోమెట్రిక్ ఈ-పాస్ యంత్రాలను పరిశీలించారు. స్టాక్ రిజిష్టర్ ప్రకారమే ఓపెనింగ్ బ్యాలెన్స్, క్లోజింగ్ బ్యాలెన్స్ ఉన్నాయా లేదా అని ఆరా తీశారు. అదేవిధంగా షాపులో ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారనే వివరాలను అక్కడి అధికారులు, డీలర్లను అడిగి తెలుసుకున్నారు. బియ్యం క్వాలిటీ, అధీకృత డీలరే పంపిణీ చేస్తున్నారా అని పరిశీలించారు. ఒకే దేశం-ఒకే రేషన్ అమలును, పోర్టబిలిటీని పరిశీలించారు. లబ్ధిదారులకు సకాలంలో రేషన్ బియ్యం పారదర్శక విధానంలో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పవన్ కుమార్, డిఎస్‌వో జితేందర్‌రెడ్డి, తహసీల్దార్ ఎన్.శ్రీనివాస్, పౌరసరఫరాల ఉప తహసీల్దార్‌లు రవీంద్రచారి, నరేష్, రేషన్ డీలర్ పాల్గొన్నారు.



# నడవలేని 'నాగరాణి'

**- ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినికి వింత వ్యాధి**

**- రెండు కాళ్లు చచ్చుపడి మంచానికే పరిమితం**

**- మెరుగైనా వైద్యం కోసం ఎదురుచూపులు - దాతలు,స్వచ్ఛంద సంస్థల వైపు ధీనంగా చూపులు**

**- కూతురును అదుకోవాలని మంత్రి కేటీఆర్,ఎమ్మెల్యే రమేష్‌బాబుకు తల్లిదండ్రుల వేడుకోలు**



**కోనరావుపేట,ప్రభాతవార్త:** తోటి విద్యార్థులతో కాలేజికి వెళ్లుతున్న పెద్ద కూతురును చూసి నిత్యం ఆ తల్లిదండ్రులు మురిసిపోయారు. వారి ఆనందాన్ని చూసిన దేవునికి కన్నుకుట్టిందే ఏమో.. ఒక్కసారి తన కూతురికి కాలుకు నొప్పి వచ్చిందని ప్రభుత్వ ఆస్పత్రిలో పరీక్షలు చేయించడంతో వైద్యులు కాలుకు పట్టి కట్టి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. కాలు నొప్పి మానకముందే మరోకాలుకు నొప్పి రావడంతో పరీక్షలు చేయించినప్పటికి ఎలాంటి రోగం గుర్తించకపోవడంతో రెండు కాళ్లు చచ్చుపడి మంచానికే పరిమితమైనా కూతురును చూసి తల్లిదండ్రులు నిత్యం రోధిస్తున్నారు. కూతురుకు మెరుగైనా వైద్య సేవలందించాలంటే రెక్కాడితే డొక్కాడని పరిస్థితిలో ఉన్న ఆ తల్లిదండ్రులు దాతులు, స్వచ్ఛంద సంస్థల వైపు ధీనంగా చూస్తున్నా వారి దయనీయ పరిస్థితి పై 'వార్త' ప్రత్యేక కథనం. కోనరావుపేట మండలం మర్తన్‌పేట గ్రామానికి చెందిన కుక్కట్ల పద్మ-శ్రీనివాస్ దంపతుల పెద్ద కూతురైనా నాగరాణి ఆరు నెలలుగా రెండు కాళ్లు చచ్చుపడి మంచానికే పరిమితమైంది. శ్రీనివాస్ కుటుంబాన్ని పోషించుకునేందుకు స్థానికంగా హోటల్ నడుపుతున్నాడు. ఆ హోటల్ మీద ఆధారపడి భార్యతో పాటు ముగ్గురు కూతుళ్లను సాకుతున్నాడు. నాగరాణికి ఆరు నెలల క్రితం కాళులో నొప్పి వస్తుందనీ తెలుపడంతో వేములవాడలోని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకవెళ్లగా వైద్యులు పరీక్షలు చేసి, కాళుకు పట్టివేసి భయమేమి లేదన్నారు. ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నాగరాణికి మరో కాళు కూడా వాపు రావడంతో కంగారుపడ్డ తల్లిదండ్రులు తిరిగి పరీక్షలు చేయించిన వ్యాధిని గుర్తించలేదు. దీంతో రెండు కాళ్లు తీవ్రంగా నొప్పి రావడంతో నాగరాణి మంచానికే పరిమితమైంది. హోటల్ మీద ఆధారపడిన శ్రీనివాస్ కుటుంబం నాగరాణికి ఖరీదైనా వైద్యం చేయించాలంటే చేతిలో చిల్లిగవ్వలేక సతమతమవుతున్నారు. తోటి పిల్లల మాదిరిగా కాలేజి వెళ్లాల్సిన కూతురు నడవలేని స్థితిలో మంచంలో ఉండంతో ఆ తల్లిదండ్రుల గుండెల నిండా రంది ఉంది. దీంతో తన కూతురుకు మెరుగైనా వైద్యం కోసం పట్నం తీసుకపోయేందుకు ఏవరైనా దాతలు,స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని వేడుకుంటున్నారు. తన కూతురు తిరిగి నడిచేలా వైద్యం అందించేందుకు సాయం చేయాలని బాధిత తల్లిదండ్రులు ఐటీశాఖ మంత్రి కేటీఆర్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబును వేడుకుంటున్నారు.